
## శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్
# ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



2లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


బుధవారం 19,ఫిబ్రవరి 2025 16 పేజీలు

## కన్నుల పండుగగా..
# చంద్రాపట్నం



- పంచవర్ణాలతో అలంకరించిన చంద్రపట్నం
- ఘనంగా స్వామివారి కళ్యాణం
- అలరించిన శ్రీ కృష్ణుడి పై పాడిన పాటలు
- మూడవరోజు పెద్దగట్టుకు పోటెత్తిన భక్తులు

వివరాలు 2 లో..



ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

శ్రీ లింగమంతుల స్వామి జాతరకు మూడవ రోజైన మంగళవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి చంద్ర పట్నం కార్యక్రమంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు.







# గందరగోళం
# అయోమయం





- అనర్హుల సర్వే నెంబర్‌లో అర్హుల పేర్లు
- ప్రశ్నార్థకమైన పారదర్శకత
- ఇదేనా సర్కారు నిర్వాకం

2 లో..



భువనగిరి, ప్రభాతవార్త :

రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. అనర్హుల సర్వే నెంబర్‌లలో అర్హులైన రైతుల పేర్లు చోటు చేసుకుంటుండడంతో రైతు భరోసా నిధులు అందకుండా పోతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు బంధు పథకం స్థానంలో రైతు భరోసా పథకానికి అంకురార్పణ చేస్తూ రైతు బంధు నిధుల సాయం పంపిణీలో భరోసా నిధులను పెంచింది.

## వేసవిలో మంచినీటి
# ఏద్దడి లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 18

మంగళవారం నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుద్ధం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వ హించారు. వేసవికాలం ప్రారంభ మైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు.



వివరాలు 16 లో..

## వేసవిలో విద్యుత్ సమస్యలు తలేత్తకుండా
# కార్యచరణ



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
ఏ. శాంతి కుమారి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 18** మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి రాష్ట్రస్థాయి ఉన్నతాధి కారులతో కలిసి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబం ధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



## దళితుడి హత్య కేసులో
# 17 మందికి జీవిత ఖైదీ

వివరాలు 12 పేజీలో...

# కన్నుల పండుగగా చంద్రపట్నం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

**మోదటిపేజి తరువాయి** శ్రీ లింగమంతుల స్వామి జాతరకు మూడవ రోజైన మంగళవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి చంద్ర పట్నం కార్యక్రమంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. మరో రెండు రోజులు మాత్రమే జాతర జరిగే అవకాశం ఉండడంతో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. మంగళవారం స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా చంద్ర పట్నం కార్యక్రమం నిర్వహించారు. మెంత బోయిన వారు తీసుకువచ్చిన పూజా సామాగ్రి తెల్ల పిండి పచ్చ పిండి పసుపు కుంకుమలతో చంద్రపట్నం వేశారు. చెక్కపై పసుపు కుంకుమలు వేసి ఆకర్షణీయంగా అలంకరించారు. ఆ తర్వాత యాదవ వంశీయులు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీంతో చంద్ర పట్నం స్వామివారి కళ్యాణం ముగిసింది. రాజులు పూజారులు బైకాన్లు కథలు చెప్పారు. పంచ వర్ణాలతో వేసిన చంద్ర పట్నంపై దక్షిణ దిక్కున లింగమంతుల స్వామి వారిని ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవిని కూర్చోబెట్టి కళ్యాణము నిర్వహించారు. యాదవ పూజారులు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణ కథను శ్రీకృష్ణుడు చరిత్రపై పాటలు పాడుతూ ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా తిలకించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రుడు ఆకాశంలో నిండుగా ప్రకాశించే పౌర్ణమి అంటే శ్రీ లింగమంతుల స్వామికి ఇష్టమైన రోజు కావడంతో ప్రతి పౌర్ణమికి భక్తులు ఇక్కడికి వచ్చి స్నానం చేసి తడి బట్టలతో దర్శనం చేసుకుని నిద్రిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజు నుండి ఐదు రోజులపాటు జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి కుల మతాలకతీతంగా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ అని నరసయ్య యాదవ్ అన్నారు. కోరిన కోరికలు తీర్చే లింగమంతుల స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. మూడు రోజులుగా లక్షలాది మంది దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు గుట్ట చుట్టూ పరిసర ప్రాంతాల్లో నిరంతరం పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారు. తాగునీటి వసతి చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యం నిమిత్తం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు కొనసాగుతుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన సౌకర్యాలు కల్పించారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరైనా తప్పిపోయిన వెంటనే గుర్తించి వారికి అప్పగిస్తున్నారు. పోలీస్ యంత్రాంగం అధికార యంత్రాంగము అప్రమత్తతో ఉండి జాతరలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఎస్పీ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లింగమంతుల స్వామి జాతరను సందర్శించారు. చంద్ర పట్నం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర పెద్దగట్టు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె అన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు జాతరను సందర్శించి స్వామివారి కల్యాణంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించి భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. జాతరలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పనులు అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు ఎక్కడ కూడా పారిశుధ్యం లేకుండా శుభ్రం చేస్తున్నారు. భక్తులు మొక్కులు తీర్చుకున్న తర్వాత జట్టింగ్ మిషన్తో రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేస్తున్నారు. పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు దురాజ్పల్లి జంక్షన్ నుండి గుడి చుట్టూ ఎనిమిది జోన్లు ఏర్పాటు చేసి పనులు మరింత వేగవంతం చేశారు. జాతరలో జోన్ల వారీగా కేటాయించి పారిశుధ్య పనులు చేసేందుకు మూడు షిఫ్టులను ఏర్పాటు చేసి సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. 130 మంది పారిశుధ్య కార్మికులను 48 బాక్స్ మొబైల్ టాయిలెట్స్ క్లీనింగ్ కు షిఫ్ట్ కు 16 మంది స్కావెంజర్లు 7 పర్మనెంట్ టాయిలెట్లు క్లీనింగ్ కు 14 మంది స్కావెంజర్లను నియమించారు. వీరితో పనులు చేయించేందుకు 12 మంది జవాన్లు 24 మంది సూపర్వైజర్లు 24 మంది జోనల్ ఆఫీసర్లు ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు మరుగుదొడ్ల క్లీనింగ్ పనులు పర్యవేక్షణకు ముగ్గురిని నియమించారు. జాతరలో చెత్త డంపింగ్ చేసేందుకు షిఫ్టుకు నాలుగు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టారు.







## గందరగోళం

# అయోమయం

భువనగిరి, ప్రభాతవార్త :

. **మోదటిపేజి తరువాయి** ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో అర్హులైన రైతుల ధరికి భరోసా నిధులు అందని ద్రాక్షలా మారాయి. ఇదిలా ఉండగా .. ప్రభుత్వం సాగుకు యోగ్యం లేని భూములకు భరోసా నిధులను పంపిణీ చేయకుండా చెక్ పెట్టేందుకు ఇటీవల క్షేత్రస్థాయిలోని అధికారులచే గ్రామాల్లో ప్రత్యేక సర్వే చేపట్టారు. ఇందులో నాలా కన్వర్షన్ భూములతో కోళ్ల ఫారాలు, గుట్టలు, రాళ్ళతో పాటు రియలేస్టేట్ వెంచర్లకు ఉన్న భూములను అధికారులు గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఇక్కడే అసలు సమస్య తెరపైకి వచ్చింది. ఈ సర్వే నెంబర్లో అయినా ఒక రైతు ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ఉన్నట్లయితే సదరు సర్వే నెంబర్లో భూములు కలిగిన రైతులందరికి రైతు భరోసా నిధులు జమకు నోచుకోవడం లేదు. ఇటువంటి ఖాతాలన్నింటికి నగదు చెల్లింపులు జరగకుండా హోల్డ్లో పెట్టినట్లు సమాచారం. కాగా గ్రామాల్లో రెవెన్యూ పహానీ రికార్డులో ఒక సర్వే నెంబర్లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే అధికంగా సెంటుకు భూమి పొరపాటున ధరణి పోర్టల్లో నమోదు అయితే చాలు సదరు సర్వే నెంబర్లో రైతులకు రైతు భరోసా నిధులు అందడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఒకవైపు ఏ సర్వే నెంబర్లో అయినా సాగుకు యోగ్యంగా లేని సర్వే నెంబర్ వారీగా గుర్తించి సదరు రైతుల వివరాలను సేకరించినప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం అనేక గందరగోళ పరిస్థితులకు దారి తీస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే మూడు విడతలుగా రైతు భరోసా నిధులకు పచ్చజెండా ఊపిన యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎకరంలోపు విస్తీర్ణం కలిగిన రైతులకే అధిక సంఖ్యలో భరోసా నిధులు అందడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం జనవరి 26న ప్రతిష్టాత్మకంగా పైలెట్ గ్రామాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 71 గ్రామాలను గుర్తించి వాటి పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేశారు. ఉమ్మడి జిల్లాలోని యాదాద్రి జిల్లాలో 17,578 మంది రైతులకు 26.95కోట్లు, నల్గొండ జిల్లాలో 35,568 మంది రైతులకు, రూ.46.13కోట్లు, సూర్యాపేట జిల్లాలో 29,352 మంది రైతులకు గాను రూ.37.84 కోట్ల చొప్పున పైలెట్ గ్రామాల కింద ఎంపికైన రైతులకు భరోసా నిధులు అందాయి. యాదాద్రి జిల్లాలో 6,06,669 ఎకరాల భూములు సేద్యానికి అనుకూలంగా ఉండగా, వాటిని 2,81,464 మంది రైతులు సేద్యం చేస్తున్నారని, రైతు భరోసా కింద 363.99 కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉంటుందని, గణాంకాలు ప్రభుత్వానికి చేరవేశారు. జిల్లా వ్యాప్తంగా సాగుకు యోగ్యం లేని భూములను గుర్తించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 318 గ్రామాల్లో 20,227 ఎకరాల భూములు సాగుకు యోగ్యం కాని భూములుగా గుర్తించారు. వీటికి భరోసా నిధులు విడుదల చేయవద్దంటూ ప్రభుత్వానికి నివేదికలు వెళ్ళాయి. వాస్తవంగా సాగుకు యోగ్యం కాని సర్వే నెంబర్లో గల విస్తీర్ణానికి మాత్రమే భరోసా నిధులను నిలిపివేయాల్సిన అధికారులు సదరు సర్వే నెంబర్లోని మొత్తం విస్తీర్ణానికి చెల్లింపులు జరగకుండా హోల్డ్లో పెట్టడంతో క్షేత్రస్థాయిలో అనేక గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. గతంలో సాగునీటి కాల్వల తవ్వకాల్లో భాగంగా ప్రభుత్వం భూ సేకరణ చేపట్టిన సర్వే నెంబర్లలో భూములకు సైతం భరోసా నిధులు చెల్లింపులు జరగకుండా నిలిచిపోవడంతో క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారుల వద్ద నివృత్తి చేయాల్సిన సమాధానం లేకపోవడంతో పలువురు రైతులు తీవ్ర ఆగ్రహం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో నెలకొన్న వివాదాలకు చెక్‌పెట్టి ప్రభుత్వం గుర్తించిన సాగుకు యోగ్యమైన భూములన్నింటికి సకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటి వరకు యాదాద్రి జిల్లాలో 1,25,005 మంది రైతులకు గాను 86,57,05,247లు రైతు భరోసా నిధుల కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి.

# శ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి
## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:


శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని రావిభద్ర రెడ్డి గార్డెన్స్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , బంజారా ఉత్సవ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితంలో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు. ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే నని కలెక్టర్ హితవు పలికారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకొని , తల్లిదండ్రులకు ఒక మంచి పేరు తెచ్చే విధముగా విద్యార్థులు చదవాలని, జీవితంలో ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదని దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభ రాణి, టిజిఓ కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ఎమ్మార్వో ,ఎండిఓ లు ,బంజారా ఉత్సవ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ శివాజీ సేన నార్కట్ పల్లి మండల అధ్యక్షునిగా నియామకం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 18**

నేటి సమాజంలో సెక్యులరిజం పేరుతో ఈ దేశం పైన సనాతన హిందూ ధర్మం పైన వివిధ రూపాలలో కొంత మంది స్వయం ప్రకటిత మేధావులు విషం కక్కుతూ మన సంస్కృతి ధర్మాన్ని నాశనం చెయ్యాలనే ప్రయత్నం చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని,అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి ప్రతి గ్రామ గ్రామాన ఛత్రపతి శివాజీ మహారాజ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి హిందూ కార్యకర్త దేశ భక్తి కలిగి వుండి ధర్మం కోసం పోరాడాలని కోరారు రాష్ట్రీయ శివాజీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీనివాసాచారి. మంగళవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం లో రాష్ట్రీయ శివాజీ సేన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గ్రామ గ్రామాన ఆ మహానుభావుని వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అనంతరం యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తాడోజు



శివకుమార్‌ను రాష్ట్రీయ శివాజీ సేన మండల అధ్యక్షునిగా నియమించి నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు.హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రీయ శివాజీసేన మండల అధ్యక్షునిగా ఎన్నికైన తాడోదు శివకుమార్ మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతని చిత్తశుద్ధితో నెరవేరుస్తానని తెలిపారు.శివకుమారన నియామకం పట్ల గ్రామయువత హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మనోజ్

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 18**



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు నకిరేకల్ నియోజక వర్గ యువ నాయకులు చిరుమర్తి మనోజ్ కుమార్.

# మాజీ సీఎం కేసీఆర్ ను కలిసిన దేవరకొండ నరేష్

**కట్టంగూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



టిఆర్ఎస్ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలం లోని వడెనపల్లికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్య క్షులు దేవరకొండ నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులు సమయపాలన పాటిస్తేనే విజయం సాధ్యం

**పెద్దవూర ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



విద్యార్థులు సమయపాలన పాటిస్తేనే విజయం సాధిస్తారని పూర్వ విద్యార్థులు 1992 93 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి చెందిన విద్యార్థి అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఋ పెద్దవూర పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు 199293 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు రూ.6500 విలువచేసే ఎలక్ట్రానిక్ బెల్ ను పాఠశాలకు బహుకరించారు. గతంలో అహుజా మైక్ సెట్ రూపాయలు 25 వేల విలువైన మైక్ సెట్ ను అందజేయడం జరిగిందని తెలిపారు. పూర్వ విద్యార్థులు విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రి అందజేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కిషన్.భీమ్లా నాయక్.పాపిరెడ్డి.ఆంజనేయులు శ్రీనివాసరెడ్డి లు కలిసి పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ కి అందజేశారు.

# ఆలయ నిర్మాణానికి దాతల విరాళాలు

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 18**



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించ బడుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పలువురు ముందుకు వచ్చి విరాళాలను అందజేస్తున్నారు.గ్రామానికి చెందిన రేగట్టే కృష్ణా రెడ్డి (డీలర్ ) 5,116 రూపాయలు, రేగట్టే ఉపేందర్ రెడ్డి 5,116 రూపాయలు, బత్తుల అనంత రెడ్డి 10,000 రూపాయలు, పగిడిమర్రి రత్నమ్మ 5000 రూపాయలు,కంకణాల రాజ్ కుమార్ రెడ్డి 2116 రూపాయలు,పొడిశెట్టి శంకర్ ఆలయ నిర్మాణానికి ఒక ట్రాక్టర్ (ట్రిప్పు ఇటుకలు)ఇస్తానని మాట ఇవ్వగా, సోమ వెంకటేశ్వర్లు 5,116 రూపాయల విరాళలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందచేశారు.దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దాతలు మరింతగా ముందుకు వచ్చి తమ ఆర్థిక హార్థిక సహాయ సహకారాలను అందించాలని ఆయన నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు.

# అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కేజీబీవి వంట మనిషి కుటుంబానికి ఆర్థిక చేయూత

**వలిగొండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

వలిగొండ మండలంలోని లోతుకుంట మోడల్ స్కూల్లో వంట చేసి ఈ మధ్యనే కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు వంట చేసి పెడుతూ గత నెలలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి మృతి చెందిన ధ్యాన బోయిన మల్లమ్మ కుటుంబానికి మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఏకమై సమకూర్చిన 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ కేజీబీవీ ప్రిన్సిపల్ దుర్గ సమక్షంలో మృతురాలి భర్త నరసింహ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ వలిగొండ మండలానికి మంచి సంప్రదాయం ఉంది మండలంలోని ఏ పాఠశాలలో ఎవరికి ఇబ్బంది ఉన్నా వెంటనే స్పందించి సహాయం చేసే గుణం ఉందని అన్నారు. ఇదే విధానాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించి సహాయపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత, ఆలకుంట్ల శ్రీనివాస్, సురకంటి అనిత, కల్లూరి రమేష్, ప్రభాకర్, గులాం జిలాని, నవీన్, కేజీబీవీ ఉపాధ్యాయులు శివరంజని, కీర్తి,అప్ప తదితరులు పాల్గొన్నారు.

# పూల రవీందర్ గెలుపునకు కృషి చేయాలి


**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 18**



రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపునకు మున్నూరు కాపు సోదరులు కృషి చేయాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ పుట్టా పురుషోత్తమరావు పటేల్ అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మున్నూరు కాపు సంఘం సభ్యులచే సమావేశం నిర్వహించారు సందర్భంగా.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపు ఖాయమని అన్నారు.ప్రతి మున్నూరు కాపు బిడ్డ కృషి చేయాలని కోరారు సమావేశంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకట నరసయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,పట్టణ శాఖ అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహ,నల్లగొండ సుధాకర్ లోకసాని,లోకసాని శ్రీనివాస్,నల్లగొండ శ్రీనివాస్, వనమాల కోటి,వెంకటయ్య పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18:**



మండల పరిధిలోని ఎర్రచెరువు తండాలో తండావాసుల ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా విచ్చేసి నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వహకులుదేవాలయం కు విచ్చేసిన ఎమ్మెల్సీ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్,మాజీ యం.పి.టి.సి తారా సింగ్,గ్రామ నాయకులు బిచ్చు నాయక్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు కె.యస్.యన్ రాజు,మరియు తండా వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రమైన వివరాలతో యుడై స్ లో నమోదు చేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ**

**భువనగిరి ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** విద్యార్థుల సమాచారం కొరకు ఉద్దేశించిన యుడైస్ ప్లస్ పోర్టల్ లో సమగ్రమైన వివరాలతో సమా చారాన్ని నమోదయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే .సత్యనారాయణ ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలో జిల్లాలో పరిధిలోని మండలాల సంబంధించిన ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మంగళవారం నుంచి గురువారం వరకు కలెక్టరేట్ లో నిర్వహించే అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు .. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతుల పాఠశాలల వివరాలను, విద్యార్థుల సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి యు డైస్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. జిల్లా కార్యాలయం నుండి వచ్చే సూచనలను తప్పక పాటించాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ టి శ్రీహరి అయ్యంగార్, క్వాలిటీ కోఆర్డినేటర్ జే. శ్రీనివాసులు, కమ్యూనిటీ మోబిలైజేషన్ కోఆర్డి నేటర్ పి. లింగారెడ్డి, ఏ ఎస్ ఓ ఎం .నరహరి, ఏ పి ఓ మహేష్, సిస్టం అనలిస్ట్ కరుణాకర్, వివిధ మండలాల ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు:

**ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 18 ప్రభాత వార్త:** మండల కేంద్రంనికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఎలగందుల శ్రీనివాస్ తల్లి ఎలగందుల లక్ష్మి (80) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి జియో పెన్సింగ్

*నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్లకు తొలిసారి జియో ఫెన్సింగ్ చేయనున్నారు. ఈ మేరకు కృత్రిమ మేధా సహాయంతో ప్రత్యేక యాప్ను రూపొందించారు. ప్రభుత్వము కొత్త విధానాన్ని అమల్లోకి తెస్తుంది. మొదటి విడతగా ఇంటి స్థలము ఉన్న వారికి మాత్రమే ఇల్లు మంజూరు చేస్తున్నారు. ఇల్లు కట్టే స్థలాన్ని సర్వే సమయంలోనే చూపారు. ప్రస్తుతం సదరు స్థలాన్ని జియో ఫెన్సింగ్ చేయనున్నారు. ఆ స్థలంలోనే ఇంటి నిర్మాణం చేయాలి. స్థలాన్ని ధృవీకరించిన అనంతరం ప్రత్యేక యాప్ లో స్థలం వివరాలు అక్షాంశా రేఖాంశాల వివరాలతో జియోఫెన్సింగ్ చేస్తారు. తప్పుడు సమాచారం ఇస్తే మంజూరు చేసిన ఇల్లు రద్దు చేస్తారు. గతంలో నిర్మించిన పాత ఇల్లు చూపిస్తే ఒక తోకలకు పాల్పడిన ఇల్లు రద్దు చేస్తారు. సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నాలుగు నియోజకవర్గాలకు 14 వేల ఇల్లు కేటాయించారు. ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్లకు జియో ఫెన్సింగ్ చేస్తున్నారు.

## సమయపాలన పాటించని మండల అధికారులు ఉపాధ్యాయులు

*మునగాల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

అధికారులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించని సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రం లో వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులు పట్టణాల నుండి కొలువుకి బయలు దేరేవరకు 12 గంటలు అవుతుందని ప్రజలు తెలుపు తున్నారు. ఎంపీడీవో తాసిల్దార్ కార్యాలయానికి పనులు కోసం వెళ్లిన ప్రజలకు కార్యాలయ సిబ్బంది విసుకుంటూ పని చేస్తున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తే వారి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నట్లు తెలుపుతున్నారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి రాకపోగా ఇష్టానుసారం విధులకు వస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు విద్యార్థులు తల్లిదండ్రులు పట్టించుకోకపోవడంతో ఇద్దరు ముగ్గురు ఉన్న ఉపాధ్యాయుల వద్ద ఒకరిద్దరు డ్యూటీ చేస్తూ ఒకరు ఒప్పందంతో విధుల కు దుమా కొడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకొని విధులకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు

## వెలగని వీధిలైట్లు

*నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ వీధుల్లో నడిచి వెళ్లాలంటే రాత్రి వేళల్లో ఇబ్బందిగా మారింది. గ్రామంలో పలు వీధుల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. వీధి దీపాలు లేకపోవడంతో కుక్కలు మీదికి వచ్చే పరిస్థితిని గమనించలేక పోతున్నారు. పలు వీధులు అంధకారంలో ఉండిపోయాయి. అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు వేయాలని కోరుతున్నారు.

## విద్యుత్ సౌధ ముట్టడి

*నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

విద్య సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ టీవీ జెఎసి పిలుపుమేరకు ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన విద్యుత్ సౌద ముట్టడిని జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. వాల్ పోస్టర్లను విడుదల చేశారు. 19,000 మంది ఆర్టిజన్ కార్మికులను గత ప్రభుత్వము పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. సర్వీస్ క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. అర్హతల ప్రకారం ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని జేఏసీ నాయకులు కోరుతున్నారు. ఈనెల 20న జరప తలపెట్టిన విద్యుత్ సౌద ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.

## గరిడేపల్లి లో ప్రారంభించిన 100 రోజుల కార్యక్రమం

### టిబి రహిత దేశంగా మార్చటమే లక్ష్యం

### మండల వైద్యాధికారి నరేష్



**గరిడేపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** టిబి రహిత దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మండల వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని మంగళవారం గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబి రహిత దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం 100 రోజుల నిక్షయ్ శివి ర్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీనిలో భాగంగా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయ వంతం కావాలంటే ప్రతి ఒక్కరు చేయూత అందించాలని ఆయన సూచిం చారు. టీబీ రహిత తెలంగాణగా మార్చడమే తమ ముందున్న లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీబి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి నిర్వహిస్తామని తెలిపారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 44 మందికి తెమడ పరీక్షలు చేశామని దీంతో పాటు 103 మందికి ఎక్స్ రే టెస్టులు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శారద, సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఎం ఎల్ హెచ్ పి లు అశోక్, సాయి, ఎస్ టి ఎస్ మమత, ఏఎన్ఎంలు కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎంజిఈ ఏ క్యాలెండర్ ఆవిష్కరణ..

*ఆలేరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



టి.ఎం.జిఈ .ఏ 2025 నూతన క్యాలెండర్ ను పట్టణం లో టి ఎన్ జి భవనం వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వృత్తిరీత్యా ఉద్యోగం చేయడం, సమాజ చేయడం గొప్ప అదృష్టమని అన్నారు. .ఈ కార్యక్రమంలో రిటైర్ టీచర్ మంద.సోమరాజు, రిటైర్డ్ పి ఈ టి ,పూల.నాగయ్య, ఆర్ టీ సీ కండక్టర్ ఉపేందర్, ,పొన్నం బాలయ్య ,శ్రీనివాస్ ,భాస్కర్ ,కృష్ణ ,కొండల్ ,శివ ,రమేష్ ,యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

*ఆలేరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*




జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25వ నిర్వహించబోయే టాలెంట్ టెస్ట్2025 పరీక్షకు సంబంధించిన పోస్టర్ ను శ్రీ రామకృష్ణ విద్యాలయం,ఎవరెస్ట్ హై స్కూల్, ఏకాశీల హై స్కూల్,ప్రగతి విద్యాలయం స్కూల్ జిల్లా పరిషత్ హై స్కూల్,జె ఎం జె పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ చెశారు.. ఈ సందర్బంగా చైర్మన్ మైదాన్ భాస్కర్ మాట్లాడుతూ. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన వారికి మొదటి బహుమతిగా 3016/ నగదు అందజేస్తామని, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతవత్ కమలాకర్, అధ్యక్షులు పెరపు ఆనంద్, సంస్థ సభ్యులు జుకంటి సిద్దులు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## ఆపదలో ఉన్న సభ్యులకు సంఘం అండగా ఉంటుంది

*కోదాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తెలిపారు. మంగళవారం పట్టణానికి చెందిన పండ్ల వ్యాపా రస్తుడు మస్తాన్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారి నివాసానికి వెళ్లి మస్తాన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సాను భూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంఘ అధ్యక్షులు షేక్ షమీఉల్లా, ఇస్మాయిల్, సుభాని, జానీ మియా, సున్ని, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



మండలంలోని సిరిపురం గ్రామంలో మృతి చెందిన సయ్యద్ హుస్సేన్ కుటుంబా నికి స్నేహితులు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. 199798 సంవత్సరంలో పదవ తరగతి సిరిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు స్నేహితులు 40 వేల రూపా యలు ఆర్థిక సాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. పిల్లల పేరు మీద డిపాజిట్ చేసి ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.


## బి జే పి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తంరెడ్డి కి ఓటు వేసి గెలిపించాలి



**మోటకొండూర్ ఫిబ్రవరి 18 ప్రభాత వార్త** నల్గొండ, వరంగల్ ,ఖమ్మం బి జే పి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ప్రముఖ బోట్టు క్రిష్ణ అన్నారు ఆయన మంగళవారం నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు య్నెల్లల శ్రీదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను కలిసి పులి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చ నాయకులు అనంతల పాండురంగారెడ్డి ,భూమండ్ల సతీష్, ఎస్సీ మోర్చా నాయకులు బైరపాక స్వామి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ని కలిసిన మోత్కూర్ వీరాభిమాని

మోత్కూర్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రితెలంగాణ ఉద్యమ నేత కెసిఆర్ ను కెసిఆర్ వీరాభిమాని బందెల శ్రీను సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బందెల శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు తాగునీరు రైతుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి మార్గదర్శకులు అని అన్నారు కేసీఆర్ ను కలిసినందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు

## బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

మోత్కూర్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలిపించాలని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయ వృత్తిలో అపారమైన అనుభవం ఉండి ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడి ముందున్న వ్యక్తి అని ఉపాధ్యాయ హక్కుల కోసం నిరంతరం పోరాట పటిమ కలిగిన వ్యక్తిని ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల కోఆర్డినేటర్ గౌరు శ్రీనివాస్ జిల్లా నాయకులు కోణతం నాగార్జున రెడ్డి పోచం సోమయ్య మోత్కూర్ పట్టణ మండల శాఖ అధ్యక్షులు చాడ మంజుల గుదె మధుసూదన్ పట్టణ నాయకులు కందుకూరి ప్రకాష్ జినుకల దశరథ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి అభ్యర్థిని గెలిపించండి:

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన అనుభవం ఉన్న బిజెపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కస్తూరిబా బాలికల పాఠశాలలో అధ్యాపకులను కలిసి బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల కాలపరిమితి పెంపు పై హర్షం



హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త :

రాష్ట్రంలో సహకారసంఘాల కాలపరిమితిని ఆరు నెలలు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మండలంలోని వేపలసింగారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృతజ్ఞతా తీర్మానం చేసారు. సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి, భారీనీటిపారుదల పౌరసరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి, వ్యవసాయ సహకారశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండజిల్లా సహకార కేంద్రబ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డిలకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పొడిగించిన ఆరు నెలల్లో రైతులకు మరింత సేవచేసి ప్రాథమికవ్యవసాయ స హకారసంఘం అభివృద్దికి కృషి చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశంలో సంఘ చైర్మన్ ఊరే రాధాకృష్ణరావు, చక్కర వీరారెడ్డి, ముడెం గోపిరెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు చిలికేశ్వరపు నాగరాజు, డైరెక్టర్లు నాగిరెడ్డి జోజిరెడ్డి, మాసిరెడ్డి వెంకటరెడ్డి, పాలబిందల రవి, సారెడ్డి సీతారామరెడ్డి, భూషిపల్లి మల్లారెడ్డి, చక్కర వీరమోహన్‌రెడ్డి, నందిగామ వెంకటేశ్వర్లు, మాలోతు శంకర్, సారెడ్డి భూ పాల్‌రెడ్డి, మీసాల వెంకటమ్మ, కర్ల కుమారి, సెక్రటరీ ఛీకూరిలింగయ్య, సిబ్బంది వీరబాబు, హరీష్ ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు లోని దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతానికి చెందిన యువకుడు మక్కేన శ్రీనికేతన్(25) మండలంలోని శ్రీనివాసపురం లో దగ్గర బంధువు చనిపోవడంతో కడసారి చూపుకోసం గత నెల26 న కుటుంబ సభ్యులతో కలసి గ్రామానికి వచ్చారు. అదే రోజు సాయంత్రం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తో కారు లో పక్క గ్రామానికి వెళ్ళి వస్తుండగా గ్రామశివారు లోకి రాగానే కారు అదుపుతప్పి విద్యుత్తు స్తంబాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో శ్రీనికేతన్ కి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో కుటుంబ సభ్యులు హుజూర్‌నగర్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు బేగంపేట కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించినట్లు మృతుని బంధువులు తెలిపారు. మృతిని బంధువు కట్టా గోపాలరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బలరామిరెడ్డి తెలిపారు.

## ఘనంగా ముగిసిన లింగమంతుల జాతర



హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:

మండలంలోని అమరవరం గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ లింగమంతుల గంగమ్మ జాతర ముగిసినట్లు యాదవ కులపెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. జాతర లోభాగంగా చివరి రోజైన మంగళవారం ఆలయం ఎదుట చంద్రపటం వేసి పూజలు నిర్వహించారు . అనంతరం గాపు పట్టు కార్యక్రమంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ డప్పు చప్పుళ్లతో ప్రదక్షణ లు చేశారు . ముగింపు కార్యక్రమము లో యాదవ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తంగడపల్లి చెరువుల్లోకి మూసీ జలాలను మళ్లించాలి :జల సాధన సమితి

చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



శ్రీ ఆంథోల్ మైమస్మ జల సాధన సమితి ఆధ్వర్యంలో దామెర గ్రామంలో మంగళవారం రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో నీటి కొరత తీవ్రంగా బాధిస్తుందని, ఎన్ని బోర్లు వేసినా నీటి చుక్క రావడం లేదన్నారు. ప్రత్యామ్నాయంగా తమకు సాగునీటి జలాలను సాధించుకునేందుకు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. తంగడపల్లి చెరువులోకి మూసీ జలాలను మళ్లించాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మన్నె నర్సింహారెడ్డి, మల్లేపల్లి ప్రముఖ్‌రెడ్డి, మన్నె చిత్రసేనారెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి, చీకూరి ఈదయ్య, గట్టు వెంకటేశం, గుండెబోయిన సత్యనారాయణ, జాల నర్సింహా, నారెడ్డి అంజిరెడ్డి, మదిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, సమితి సభ్యులు కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మారగోని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామి కి పంచామృత అభిషేకాలు

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ని క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి కి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలో నిత్యపూజల అనంతరం హనుమాన్ ఆలయాన్ని ప్రత్యేకంగా ఆలంకరించారు. ఆంజనేయస్వామి కి పూలమాలంకరణ, 108 నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, వడమాల, పులిహోర ప్రసాదాలతో నిత్యార్చన, నైవేద్యం, హారతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. కార్యక్రమంలో వేదుల రమేష్ సరస్వతి, దుల్పూరు భాస్కరరావు అరుణ, మాశెట్టి సత్యనారాయణ శశికళ ,పులవర్తి గోపాలకృష్ణమూర్తి రాధాదేవి, రాయచూర్ రాజోలి సుధాకర్, చెట్టి అనసూర్య, జల్లు అమర్నాథ్ సత్యవతి, చొంటి పద్మశ్రీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాల్లో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ధర్మకర్తలు, ఈవోఎంపీ లక్ష్మణరావు, ఆలయఅర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, కొత్త ప్రవీణ్‌కుమార్‌గుప్తా, బెల్లంకొండ శ్రీనివాస్, యరగాని పూర్ణ, బత్తిని వినయ్‌కుమార్ గౌడ్, బత్తుల గణేష్, రాకేష్, వీరబాబు, గుర్రం వెంకన్న, వెంకయ్య, సాక్కుబయమ్మ, కన్నమ్మా, సావిత్రమ్మ, ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలతో విధుల్లో చేరిన 2008 డీఎస్సీ టీచర్లు

రాజాపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కోర్టు ఆదేశాలతో 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు కాంట్రాక్టు పద్దతిలో మంగళవారం ఇద్దరు రాజాపేట మండలంలో విధుల్లో చేరారు. మొదటగా ఎమ్మార్సీలో ఎంఈఓ చందా రమేష్ ద్వారా నియామక పత్రం తీసుకున్నారు. రేణిగుంట ప్రాథమిక పాఠశాలకు సరిత, రఘునాథపురం ప్రాథమిక పాఠశాలకు ఎం. రామచంద్రం లు 31, 500 ఫిక్స్ రూపాయల వేతనంతో విధుల్లో చేరారు. మరో నలుగురు ఉపాధ్యాయులు రాజాపేట మండలానికి నియమితులయ్యారు. వారు త్వరలో విధుల్లో చేరుతారని ఎంఈఓ చెప్పారు.

# టీచర్స్ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించండి

### ..బిజి కులాల ఐక్యత చాటాలి
### ...మున్నూరుకాపు సంఘం నాయకులు

**చండూరు,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:** నల్లగొండ ,ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల టీచర్స్ అభ్యర్థిగా పూల రవీందర్‌ను గెలిపించి,బహుజన కులాల ఐక్యత చాటాలని మున్నూరుకాపు సంఘం నాయకులు అన్నారు. మంగళవారం మున్నూరుకాపు సంఘం సమావేశం చండూరు మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు ఎడ్ సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లకు తట్టుకుంటూ బిసి ఉద్యమం ఈ దశకు చేరకుందని ,దీనిని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అందులో భాగంగానే పూల రవీందర్ గెలుపు బిసి ఉద్యమానికి మలుపుగా మారుతుందని అన్నారు.పూల రవీందర్ గెలుపు బిసిల మలుపు అని ఉద్యమకారుడు,అఖిల భారత హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు



వాసు దేవుల వెంకటనర్సయ్య,హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వతం సతీష్, మునుగోడు నియోజకవర్గం కోఆర్డినేటర్ రామస్వామి, వెంకటేశ్వర్లు, చండూరు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్,జిల్లా కార్యదర్శి సంగు జానయ్య, మునుగోడు మండల కోఆర్డినేటర్ కంచర్ల భిక్షమయ్య,శిరంశెట్టి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలుపించాలి

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించి చరిత్ర సృష్టించాలి
### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలే రేపటి భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించనున్నాయని ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను బీసీలంత సంఘటితమై గెలిపిస్తే రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు నేడు బీసీ సంక్షేమ సంఘం బీసీల ఓటు బీసీలకే ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతోటి చేపట్టిన బీసీల ప్రచార యాత్రలో భాగంగా ఈరోజు నకరకల్ పట్టణ కేంద్రం లోని పద్మశాలి భవన్ లో బీసీ ఉపాధ్యాయ సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పెరుతో రెడ్లకు బి పామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు ఇవ్వడానికి నిరాకరించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో "బీసీల ఓటు బీసీలకే వేసి" రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని ఉపాధ్యా యులకు శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారుతెలంగాణ చట్టసభలలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేలు ఇప్పటికే 43 మంది ఉన్నారని 17 మంది పార్లమెంట్ సభ్యులలో పది మంది ఎంపీలు ఉన్నారని మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి అవుతారనే అనే వాస్తవాన్ని బీసీలు గ్రహించాలని ఆయన కోరారు నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యత ను చూపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు పూల రవీందర్ గెలుపు బీసీ రాజకీయాలకు పెద్ద మలుపు అని వారు గెలవడం బీసీ సమాజం గెలవడం గా భావించాలని, బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని, ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి,బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాలని ఆయన పిలునిచ్చారు ఈనెల 17 నుండి 26 వ తేదీ వరకు "బీసీల ఓటు బీసీలకే" నినాదంతో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల్లో సభలు సమావేశాలు సెమినార్లతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అర్రూరి వెంకటేశ్వర్లు నేతృత్వంలో పాపని వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు జటంగి వెంకట నరసయ్య యాదవ్, బీసీ సంఘం నాయకులు తిరుగుడు రవి యాదవ్, రాచకొండ వెంకన్న, సామంతపు మురళి, చామల నరస య్య బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మా, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్,పాల్గొన్నారు

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్త రెడ్డిని గెలిపించాలి..

*ఆలేరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

వరంగల్ నల్గొండ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సరోత0 రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉపాధ్యాయులు గెలిపించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎన్నికల ఆలేరు నియోజకవర్గ ప్రబారి పడమటి జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆలేరు, కొలను పాక, టంగుటూరు శారాజిపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి సరోత0 రెడ్డి అని సమస్య పరిష్కార దిశగా పనిచేస్తాడని ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. బిజెపి పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి సుంకరి సృజాన్, మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నంద గంగేష్ పన్నాబ్ ప్రముఖ్ భోగ శ్రీనివాస్ వడ్డేమాన్ నరేందర్ అంకిరెడ్డి శ్రీనివాస్ తునికి దశరథ బడుగు జాంగిర్ బైరి మహేందర్ నాయకులు తెరల శంకర్, అంకం రాజు తదితరులు పాల్గొన్నారు



## మునుగోడు వార్త

## సీసీఎల్ కు రాజాపేట తహసీల్దార్ దామోదర్ బదిలీ

### నకిలీ ఏసీబీ అధికారులకు డబ్బులు పంపిన సమయంలో ఘటన

**రాజపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** రాజపేట తహసిల్దార్ దామోదర్ మంగళవారం సిసిఐఎల్ కు బదిలీ అయ్యారు. ఈనెల 9వ, తేదీన నకిలీ ఏసీబీ అధికారులు ఫోన్ చేసి బెదిరించిన సందర్భంగా 10వ, తేదీన 2,80,000 రూపాయలు ఆన్లైన్ ద్వారా కుమారుడు పంపిన సమయంలో బదిలీ కావడంతో చర్చనీయా0శమైంది. దామోదర్ మరో మూడు నెలల్లో రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాల కాలం తహసిల్దార్ గా పని చేయాల్సి ఉండగా మహబూబ్నగర్ లో ఒక సంవత్సరం తిరిగి రాజపేటకు బదిలీ అయి సంవత్సర కాలం పాటు పని చేయగా తిరిగి సీసీఐఎల్ కు బదిలీ అయినట్లు అధికారులు చెబుతున్నారు. రాజపేట ఇన్చార్జి తహసిల్దారుగా నాయబ్ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా కొంత మోహన్ రెడ్డి నియామకం

*మోట కొండూరు ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా కొంత మోహన్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా భాస్కరుని రఘునాథ రాజు ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు కొంత మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు లు మాట్లాడుతూ తమా ఎన్నికలకు సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు, జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి గౌడ్ కు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎల్లంల సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు

## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### సిపి సుధీర్ బాబు



**మోటకొండూర్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణలను అరికట్టాలని ఆదేశాలు జారీ చేశారు ఇసుక డంపులను ఏర్పాటుచేసుకున్నా. పమీపంలోని పోలీసులకు గానీ నేరుగా గానీ సమాచారం అందించాలన్నారు సైబర్ నేరాలు ,దొంగ తనాలు జరుగకుండా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే పోలీసు స్టేషన్ భవన నిర్మాణ సముదాయ స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజ్ చంద్ర అడిషనల్ డీ సీ పీ లక్ష్మీనారాయణ ,ఎ సి పి రమేష్ కుమార్, సి ఐ కొండలరావు,ఎస్ ఐ ఉపేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి తలసానికి ఘన స్వాగతం

*చిట్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హైదరాబాద్ నుండి సూర్యాపేట జిల్లాలోని దూరాజ్ పల్లి శ్రీలింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతరకు వెళ్తుండగా మార్గమధ్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయ కూడలిలో మంగళవారం కొద్దిసేపు ఆగారు. ఈసందర్భంగా వారికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు వారితో స్వీయ చిత్రాలు తీసుకున్నారు. వారి వెంట తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఉన్నారు. స్వాగతం తెలిపిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, నాయకులు జిట్ట బొందయ్య,



కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్, ఆవుల ఆనంద్, పోకల రాములు, బల్గూరి సైదులు, ఇరగుదిండ్ల గణేష్, దగ్గుల సైదులు, జిట్ట శేఖర్, దేవిరెడ్డి ప్రతాపరెడ్డి, ఉప్పలపల్లి నగేష్, ఔరండి సోములు, గందమల్ల శంకర్, కోనూరు శంకర్, కోనేటి సాయి, ముజ్జు, నటరాజ్, మల్లేష్, రవీందర్ రావు ఉన్నారు.




## సమకాలీన సవాళ్ళ పరిష్కారానికి కృత్రిమ మేధ

### ....అవకాశాల స్వర్గధామం...ఆచార్య కృష్ణ

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 18**



ప్రస్తుతం ఉన్న సమాజంలో ఎదుర్కొంటున్న సమకాలీన సవాళ్ళ పరిష్కారానికి కృత్రిమ మేధ అవకాశాల స్వర్గధామం లాంటిదని, దీనిని సద్వినియోగపరుచుకుని ప్రతి ఒక్కరూ సరైన మార్గాన్ని కనుగొనేందుకు కృషి చేయాలని వక్తలు పిలుపు నిచ్చారు. మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ విభాగం ఆధ్వర్యంలో బీటెక్ మరియు ఎంసీఏ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డీప్ లర్నింగ్ మెథడ్స్ పై నిర్వహించిన ఒకరోజు అవగాహన కార్యక్రమానికి వక్తలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు ఆచార్య కృష్ణ మరియు సిబిఐటి కళాశాల అధ్యాపకులు డా॥లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వి.సుకన్య విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆచార్య కృష్ణ మాట్లాడుతూ ఇంటర్నెట్ అనుసంధానంతో ప్రాజెక్టుల రూపకల్పన, సమకాలీన అంశాలల్లో



కృత్రిమ మేధ వినియోగం,ప్రాజెక్టుల రూపకల్పన మరియు ఆరోగ్య రంగాలలో కృత్రిమ మేధా మరియు మెషీన్ లర్నింగ్ల వినియోగంపై ప్రసంగించారు.డా॥లక్ష్మీ శ్రీనివాసరెడ్డి కృత్రిమ మేధ మరియు డీప్ లర్నింగ్ నమూనాలు వాటి ద్వారా పరిష్కార మార్గాలపై విద్యార్థు లకు వివరించారు.భూగర్భ జలాలు,పశుపక్షాదుల పెంపకం, వ్యవసాయం వంటి రంగాలలో వీటిని విరివిగా వినియోగించే అవకాశాలపై పరిశోధనలు జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, విభాగ అధిపతి డా॥జయంతి, డా॥హరీష్ కుమార్, డా॥సంధ్యారాణి, సిహెచ్.స్వర్ణలత, జ్యోతి రాణి, రాజేశ్వరి దుర్గాప్రసాద్ తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18*



మంగళవారం నాడు జూబ్లీహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన., ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ నియోజక వర్గ అభివృద్ధికి నిధులు కేటా యించాలని కోరారు అలాగే.. నియెజక వర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతి వివరించడం జరిగిందనీ.., ఇందుకు గాను ముఖ్య మంత్రి సానూకులంగా స్పందించడం జరిగిందిని తెలిపారు..

## సంకోజు వెంకన్న మృతికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ లకోటగుర్జు బజార్ 20వ వార్డు చెందిన సంకోజ్ వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు వెంకన్న మృతి దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో 20వారు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు .గంగాధర పద్మ . బొప్పాని యాదగిరి .సమ్మెట అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## వెంట్ర పగడ అంజమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్


*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18*



మంగళవారం రోజు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ ల నిరుపేద కుటుంబా నికి చెందిన వెంట్రపగడ అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మర ణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులువారితో పాటు నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, వంటేపాక అంబేద్కర్, మేడి వెంకన్న,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వంటేపాక యాదగిరి, పందిరి సతీష్,చెనగొని రాజశేఖర్ గౌడ్, వంటేపాక నక్షత్, నల్లగొండ మహేష్,వంటేపాక విక్రమ్, వంటేపాక విష్ణు, వంటేపాక లక్ష్మయ్య, చింతయ్య, సైదులు,యాదయ్య, వంటేపాక వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## కవితకు స్వాగతం పలికిన యువజన అధ్యక్షుడు

*నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 18*



తెలంగాణ రాష్ట్రంలో మేడారం తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన పెద్దగట్టు జాతరకు బయలుదేరిన ఎమ్మెల్సీ కవితకు మార్గ మధ్యలో నార్కట్‌పల్లి శివారులోని హోటల్ వివేరా వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకుని స్వాగతం పలికారు నార్కట్‌పల్లి బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్.వారి స్వాగతం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ కవిత.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించినట్లు తెలిపారు.స్వాగతం పలికిన వారిలో బిఆర్ఎస్ యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం చిట్యాల మండల కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*




చిట్యాల పట్టణ కేంద్రంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. తెలంగాణ రైతు సంఘం చిట్యాల మండల నూతన అధ్యక్షుడిగా బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కార్యదర్శిగా అరూరి శ్రీను, ఉపాధ్యక్షు లుగా లడే రాములు, సుర్కంటి మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా మెట్టు నర్సింహా, ఉయ్యాల సత్తయ్య, కోశాధికారిగా రూపని ఇద్దయ్యలతో పాటు మరో పది మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఆసంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. క్షేత్రస్థాయిలో సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోయిన వస్తువులను అందజేసిన పోలీసులు

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 18** తన బ్యాగ్ అనుకుని మరో ప్రయాణీకుని బ్యాగును తీసుకువెళ్ళిన వారిని సిసి కెమెరా ఫుటేజ్ సహాయంతో గుర్తించి ఎవరి వస్తువులను వారి అందజేశారు నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ఆడాలి ఆనంద్ అనే వ్యక్తి మంగళారం ఉదయం 4:30కి హైదరాబాద్ నుంచి బయలుదేరి విజయవాడ వెళ్తుండగా నార్కెట్‌పల్లి సమీపంలో తన బ్యాగ్ అనుకొని మరో ప్రయాణీకుడు ఆనంద్ కుమార్ బ్యాగు తీసుకొని వెళ్ళిపోయారు.విషయం గమనించిన ఆనంద్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా ఎస్సై డి.క్రాంతి కుమార్ సిసి ఫుటేజ్ చెక్ చేయించి అతని యొక్క బ్యాగు, లావ్ టావ్ , పోయిన వస్తువులు తిరిగి ఇప్పించారు.దనిపై ఆనంద్ కుమార్ ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.పోలీసులు తక్షణమే స్పందించి తన వస్తువులను తిరిగి ఇప్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



# ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 25 నుండి 27 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త ఫిబ్రవరి 18** బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై మంగళవారం ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఈ నెల 26 న శివరాత్రి సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, అంబులెన్స్, భారికేడింగ్, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, నలుగురు డాక్టర్లను అంబులెన్స్ తో సహా సిద్ధంగా ఉంచాలని, తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళ కానిస్టేబుళ్లను ఎక్కువగా నియమించాలని, ప్రధాన రహదారి నుండి దేవాలయం వరకు పూర్తిస్థాయిలో లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు విరిగిపోయిన, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేసి విద్యుత్తు వల్ల ప్రమాదం జరగకుండా ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. కోనేటితోపాటు, దేవాలయానికి వచ్చే రహదారికి ఇరువైపులా భారీ కేడింగ్ చేయించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న తాగునీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసి నల్గొండ పట్టణానికి సరఫరా చేస్తున్న తాగునీటి వివరాలు, నీటి శుద్ధి వివరాలను మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వంశీకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న జంతు జనన కేంద్రాన్ని సందర్శించి స్టీరిలైజేషన్ తదితర వివరాలను కనుక్కొన్నారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, సీఐ రాఘవేంద్రరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఆహార భద్రత అధికారి స్వాతి, తహసిల్దార్ శ్రీనివాస్, ఛాయా సోమేశ్వర దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలకృష్ణ ,తదితరులు ఉన్నారు.

## అదే స్ఫూర్తితో మమల్ని గెలిపించండి

...సముద్రాల నగేష్

***చింతపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***

సామాన్య ఓటర్లు ఢిల్లీలో బిజెపిని గెలిపించారని, ఆదే స్ఫూర్తితో మేధావుల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ శాసన మండలి నియోజక వర్గ ఎమ్మెల్సీగా తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం మద్దతుతో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని నగేష్ ఆధ్వర్యంలో మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని ఆధ్యాపక, ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్య ర్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజిపిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, టీచర్ ఎమ్మెల్సీ చింతపల్లి మండల ఇంచార్జ శివర్ల రమేష్‌యాదవ్ హాజరై మాట్లాడుతూ పులి సర్వోత్తమ్‌రెడ్డి 317 జివో, ఉపాధ్యాయుల జీతభత్యాలపై అనేకమార్లు ఉద్యమించారని, అదేవిదంగా ప్రైవేట్ విద్యారంగంలో బడ్జెట్ స్కూళ్ల కొరకు పలుమార్లు పోరాటం చేశారని, ప్రైవేట్ ఉపాధ్యాయుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉందని, వారిలో ఆర్థిక



అభివృద్ధి పెంపొందించాలంటే ప్రభుత్వంతో కొట్లాడగలిగే ఏకైక వ్యక్తి సర్వోత్తమ్‌రెడ్డి మాత్రమే అని అన్నారు. కాబట్టి ఈ నెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహ ఇన్చార్జ్ వెన్నం శేఖర్, బిజెపి రాష్ట్ర, జిల్లా మండల నాయకులు కుకుడపు రామకృష్ణ, కనిగిరి గోవర్ధన్, ధరణిపతి రమణరావు, బొడ్డు మహేష్, గొడుగు శ్రీనివాస్, కొడిదల శ్రీను, లక్ష్మణ్, గడ్డి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

....ఉజ్జిని యాదగిరిరావు



**చింతపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:** రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలోని ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలకు పార్టీ నాయకులు పోటీకి సిద్ధంగా ఉండాలని మునుగోడు మాజి శాసన సభ్యులు ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కంకణ బద్దులై పని చేయాలన్నారు. ఈ నెల 20నుండి గ్రామశాఖ కమిటీల ఎన్నిక మార్చి నెలలో మండల మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామశాఖ సమావేశాలు నిర్వహించి నూతన కార్యదర్శులను ఎన్నుకోనున్నట్టు ఆయన పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మండలంలోని ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలకు పార్టీ నాయకులు పోటీకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉజ్జిని యుగంధర్‌రావు, మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, ఉజ్జిని అంజల్ రావు, కొలుకులపల్లి కొండల్, వెంకటయ్య, శేఖర్, యాదయ్య, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలి

***కొండమల్లేపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



నల్లగొండ, వరంగల్ , ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్, బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తంరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కారం కావాలంటే బిసి బహుజన ఉపాధ్యాయులందరూ పూల రవీందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. పూల రవీందర్ గెలుపుతో బిసి ఉద్యమానికి దిక్సూచి ఏర్పడుతుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటనర్సయ్య, దేవరకొండ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోట్ల జగదీష్, పటేల్, హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లోకసాని నరేందర్, విశ్రాంత ఉపాధ్యాయుడు పెద్దన్న, నంద్యాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్‌ను కలిసిన మాజి ఎంపిపి రేఖ

***కొండమల్లేపల్లి,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



కొండమల్లేపల్లి మాజి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేయవలసిన స్టడీ మెటీరియల్‌ను అందించారు. కలెక్టర్‌వాటిని పరిశీలించి మాజి ఎంపిపిని అభినందించారు. విద్య ,వైద్య మౌలిక వసతులకోసం మండల వ్యాప్తంగా వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకొని ప్రశంసించారు.

## చండూరు మండలంలో 24,319మంది ఓటర్లు

***చండూరు,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:***




స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ నున్న నేపథ్యంలో ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారిగా ఓటర్ల జాబితా విడుదల చేసింది. చండూరు మండలంలో గల 19 గ్రామ పంచాయతీల పరిధిలో 8 ఎంపిటిసి స్థానాల ఓటర్ల లిస్టు ప్రకటించింది. ఇందులో గ్రామాలవారిగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. కొండాపురంలో 3,703మంది ఓటర్లు ,బంగారిగగడ్డ 3,633, బోడంగిపర్తిలో 3,593, పుల్లెంల 3,541, గుండ్రెపల్లిలో 3,095, దోనిపాముల 2,815, కస్తాల గ్రామంలో 2,165, ఉడుతలపల్లిలో 1,774 మంది ఓటర్లు ఉన్నారు.

## భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

***దేవరకొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:***



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం పట్టణంలో బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేట్ కళాశాలలకు ఇప్పటివరకు బోధన రుసుములు ప్రభుత్వం చెల్లించక పోవడంతో కళాశాలలు అప్పుల పాలయ్యాయని, లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం దగా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలైనా ఈ విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్, జల్దా భాస్కర్, గంజి హరి, సముద్రాల సహదేవ్ తదితరులు ఉన్నారు,

# ఊక దంపుడు ఉపన్యాసాలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు

## గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు

*రాజాపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు గీత కార్మికుల కుటుంబాల పట్ల అమలు చేయక పోవడంతో ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని ఊక దంపుడు ఉపన్యాసాలేనని రాష్ట్ర గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు విమర్శించారు. రాజపేట మండలం నెమిల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు పాలసిద్ధులు ఇటీవల తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందగా మంగళవారం మృతి విషయాన్ని కుటుంబ పరిస్థితిని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజ్ గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు కు సమాచారం చెప్పిన వెంటనే జయరాములు కాన సంస్థ వారికి వివరించారు. వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం తక్షణమే అందజేశారు. ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య పాల స్వాతికి కేజీకే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా బొలగాని జయరాములు మాట్లాడుతూ నిత్యం ప్రమాదం అంచున తమ జీవనోపాధిని కొనసాగిస్తున్న కల్లుగీత కార్మికుల పట్ల ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపెట్టకపోవడం వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమని వృత్తి లో ప్రమాదాలను నివారించడానికి సేఫ్టీ మోకులను ఇస్తున్నామని ఊకదంపుడు ఉపన్యాసాల వరకే పరిమితం అయ్యారని కార్మికులకు సేఫ్టీ మోకులను అందించడంలో విఫలమయ్యారని అందరికీ అందించి ఉంటే వృత్తి లో ప్రమాదాలు తగ్గేవని ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ తక్షణమే సేఫ్టీ మోకులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పరిస్థితులలో ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికుడు పాల సిద్ధులు కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ వారు విషయం తెలుపగానే స్పందించి ఆర్థిక సాయం అందించినందుకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారి సేవలు కల్లు గీత కార్మికుల కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నేమిలె మహేందర్ గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య గౌడ్. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్ నెమిలే గీత సొసైటీ అధ్యక్షులు నమిలె పాండు తదితరులు పాల్గొన్నారు.




# బి.ఆర్.ఎస్., కాంగ్రెస్ పార్టీలు ఉపాధ్యాయులకు చేసింది ఏమీ లేదు

## బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్

*రాజాపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ కోరారు. మంగళవారం రాజపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ బి. ఆర్. ఎస్. పార్టీలు ఉపాధ్యాయులకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు ఉపాధి కల్పిస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం నర పూర్తయితున్నప్పటికీ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 4000 రూపాయలు నిరుద్యోగ మృతి కల్పిస్తానని మరిచిపోయారన్నారు. పి ఆర్ సి ని గాలికి వదిలిపెట్టారని, 2500 రూపాయలు మహిళలకు ఇస్తానని చెప్పి ఒక్క మహిళకు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రైతు భరోసా ఇస్తానని చెప్పి హామీ గాలికి వదిలిపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి ని విమర్శించే నైతిక హక్కు లేదని, ఇప్పటికైనా ఉపాధ్యాయులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలిపించాలని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# వీరారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా గుర్రాల కనకరాజు నియామకం

*తుర్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త*



తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుర్రాల కనకరాజును నియమించారు. ఈ ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ సర్పంచ్ ఏలగల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల అంతర్గత మూల్యాంకన మార్కుల పరిశీలన

*తుర్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ విషయ ఉపాధ్యాయులు సిహెచ్ మహేష్, రవీందర్ ల బృందం చే మండలంలోని వాసాలమర్రి, గంధ మల్ల ,వీరారెడ్డిపల్లి ,దత్తాయిపల్లి, ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల కేటాయింపు విధానాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ బృందం పలు సూచనలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత, జరీనా భాను బేగం, బిక్కము సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత, విజయ్ కుమార్ విద్యార్థులు, పాల్గొన్నారు



# కోర్టు ఆదేశాలతో విధుల్లో చేరిన 2008 డిఎస్సీ టీచర్లు

*రాజాపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

కోర్టు ఆదేశాలతో 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు కాంట్రాక్టు పద్ధతిలో మంగళవారం ఇద్దరు రాజపేట మండలంలో విధుల్లో చేరారు. మొదటగా ఎమ్మార్సీ లో ఎంఈఓ చందా రమేష్ ద్వారా నియామక పత్రం తీసుకున్నారు. రేణిగుంట ప్రాథమిక పాఠశాలకు సరిత, రఘునాథపురం ప్రాథమిక పాఠశాలకు ఎం. రామచంద్రం లు 31, 500 ఫిక్స్డ్ రూపాయల వేతనంతో విధుల్లో చేరారు. మరో నలుగురు ఉపాధ్యాయులు రాజపేట మండలానికి నియమితులయ్యారు. వారు త్వరలో విధుల్లో చేరుతారని ఎంఈఓ చెప్పారు.

# బిజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తంరెడ్డి కి ఓటు వేసి గెలిపించాలి

*మోటకొండూర్ ఫిబ్రవరి 18 ప్రభాత వార్త*



నల్గొండ, వరంగల్ ,ఖమ్మం బి జే పి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ప్రముఖ బోట్టు క్రిష్ణ అన్నారు ఆయన మంగళవారం నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యెల్లల శ్రీదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను కలిసి పులి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చ నాయకులు అనంతల పాండురంగారెడ్డి ,భూమండ్ల సతీష్, ఎస్సీ మోర్చా నాయకులు బైరపాక స్వామి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుదువ పెట్టిన పుస్తెలతాడు దొరకడంతో రైతుకు అందజేసిన బ్యాంకు మేనేజర్

*రాజాపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



రాజాపేట పట్టణ కేంద్రంలోని ఎస్. బి. ఐ. బ్యాంకులో కాకర్ల కమరాకర్ దంపతులు కుదువ పెట్టిన పుస్తెలతాడును ఎట్టకేలకు కనుగొన్న బ్యాంకు మేనేజర్ మంగళవారం రైతుకు అందజేశారు. 11 నెలల క్రితం కాకర్ల కమలాకర్ అనే రైతు నాలుగు తులాల పుస్తెలతాడు కుదవపెట్టి మూడు లక్షల రూపాయలు లోన్ తీసుకున్నారు. గత శనివారం వడ్డీ అసలు చెల్లించేందుకు బ్యాంకుకు కమలాకర్ రాగా కుదవ పెట్టిన బంగారు పుస్తెలతాడు దొరకపోవడంతో బ్యాంకు మేనేజర్ గడువు అడిగి ఎట్టకేలకు సోమవారం రాత్రి దొరకబట్టారు. కుదువ పెట్టిన బంగారం భద్రంగా ఏర్పాటు చేసిన సంచి నంబర్ నమోదు చేయడంలో అస్పష్టత ఉండడంతో ఈ గందరగోలం పరిస్థితి నెలకొందని బ్యాంకు మేనేజర్ ఉస్మాన్ పాష తెలిపారు. సుమారు 900 మంది అకౌంట్లు ఉన్నాయని అందుకే కొంత జాప్యం జరిగిందని మేనేజర్ తెలిపారు.

# కనీస వసతులు లేని, నిర్లక్ష్యం సిబ్బందితో కొనసాగుతున్న పెట్రోల్ బంక్

*రాజపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రీ ఫిల్లింగ్ సెంటర్ కనీస వసతులు లేకుండా, నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందితో కొనసాగుతుండడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం వివిధ వాహన చోదకులు విలేకరులకు తమ ఇబ్బందులను తెలియజేశారు. గతంలో రెండుసార్లు తక్కువ పెట్రోల్ డీజిల్ పోవడంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్న విషయం గుర్తు చేశారు. ప్రస్తుతం నిబంధనల ప్రకారం పెట్రోల్ బంకు కొనసాగకపోవడమే కాకుండా పనిచేస్తున్న సిబ్బంది ప్రవర్తన ఇబ్బందికరంగా ఉందని స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# సూది లేదు..! దూది లేదు..!

## పేరుకే యునాని వైద్యశాల.

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త.*

డాక్టర్ లేని ఆసుపత్రి ఎక్కడైనా ఉంది అంటే అది మాడుగులపల్లి మండల కేంద్రం లో ఉన్న, అతి ప్రాచిన వైద్యం గా పేరు పొందిన, యునాని వైద్యశాల. మాడుగులపల్లి మండలం లో ఏర్పాటు చేసినప్పటికి , ఇక్కడ డాక్టర్ లేక పోవడం శోచనీయం, దీనిపై ఎవరికీ పిర్యాదు చేయాలో తెలియక గ్రామస్తులు, రోగులు,ఇబ్బందులకు గురవుతున్నట్లు,వచ్చి పోయే రోగులకు, సూదులు, లేవు మందులు లేవు, కేవలం ఒక హెల్త్ అసిస్టెంట్ తో మాత్రం రోజు వచ్చి వెళుతుంటాడని, అప్పుడప్పుడు ఎవరైనా రోగులు వస్తే అది.. పాత ప్రిస్ క్రిప్షన్ తీసుకుని వచ్చిన వారికి ఏవో కొన్ని మందులు



ఇచ్చి పంపుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. కావున మండలం లో ఏర్పాటు చేసిన ఈ యునాని ప్రభుత్వ వైద్య శాలకు తక్షణమే, ఒక డాక్టర్ తో పాటు, ఫార్మసిస్ట్, ను ఇతర సిబ్బంది ని కుడా ఏర్పాటు చేయాలనీ,, వీలైతే ఈ వెల్నెస్ సెంటర్ ను, మరో భవనం లోకి మార్చి ప్రభుత్వం ఈ యునాని వైద్యాన్ని ప్రజలకు చేరువయ్యేలా చూడాలని, ప్రభుత్వం ప్రజలకందించే విద్య, వైద్యం లో, ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు,మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

# దేశంలో సోషలిస్టు అర్థిక వ్యవస్థే ప్రత్యామ్నాయం

### –జాతీయ ప్రధానకార్యదర్శి అశోక్ ఓంకార్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** నరేంద్రమోదీ పాలనలో దేశం ప్రమాదకరంగా మారుతుందని, సోషలిస్టు అర్థిక వ్యవస్థ ప్రత్యామ్నాయం కావాలని యుంసిపిఐ(యు)పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ఓంకార్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థ పూర్తిగా సంక్షోభంలో చిక్కుకుందని అరోపించారు. పెట్టుబడి దారీ వ్యవస్థకు పెద్దన్నగా ఉన్న అమెరికా డాలర్కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు పూనుకోవడం జరుగుతుందన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లో ఏర్పడిన రాజకీయసంక్షోభం భారత్కు రానుందని విమర్శించారు. అంతర్జాతీయ పరిణామాల వెలుగులో భారత దేశంలో నెలకొన్న పరిపాలన తీరును గమనిస్తే దేశాన్ని గత శతాబ్ధం కాలం నుండి పాలన చేస్తున్న మోదీ నాయకత్వంలోని బిజెపి సంకీర్ణ పాలన ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలతో నియంతృత్వపాలన చేస్తున్నాడని అరోపించారు. అర్ఎస్ఎస్ వత్తిడితో దేశంలో రాజకీయ కక్షలు , ప్రశ్నించే గొంతుకలను భౌతికంగా నిర్మూలనకు తెగబడం జరుగుతుందన్నారు. అమెరికా దేశంలో ఉన్న భారతీయులను అవమానించిన తీరు బేడీలు వేసి మన దేశానికి పంపిన తీరు మోడీ అంతర్జాతీయ సంబంధాలువిపలత బట్టబయలు



చేస్తుందని అరోపించారు. రానున్న కాలంలో దేశంలో, రాష్ట్రాల్లో కమ్యూనిస్టు వామపక్ష శక్తులు లౌకిక శక్తులను ఐక్యం చేసేందుకుప్రత్యామ్నాయం నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులువల్లెపు ఉపేందర్రెడ్డి, వస్కుల మట్టయ్య, వస్కుల సైదమ్మ, వనం సుధాకర్, గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, కుంబం సుకన్య, ఎస్కె నజీర్,పెద్దారపు రమేష్, ఎన్రెడ్డి, హంసారెడ్డి, నర్రా ప్రతాప్, బాపురావు, చంద్రయ్య, వెంకన్న, రాగసుధ, నాగార్జున , సంధ్య, జబ్బార్, కళావతి,సావిత్రి, వెంకన్న, మోహన్ రావు, పాండురంగాచారి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ను ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### –యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దూనాయక్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలవుతున్నప్పటికీ ప్రభుత్వరంగ సంస్థ వైటిపిఎస్ వద్ద పార్టీ అధినేత కేసిఅర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన మాజీ మంత్రి జగదీష్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావులపై ఈసీ చర్యలు చేపట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్దూనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి భారీ ప్రాజెక్టులు కట్టిన ఘనత ఉందని, తామెప్పుడు వాటి వద్ద తమ అధికారులు బర్త్డేలు నిర్వహించలేదన్నారు. ప్రమాదవ శాత్తు బూడిద పడి కార్మికులు గాయాలపాలైతే పరామర్శించని నాయకులు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సిఎస్అర్ నిధులు వస్తే మా సర్పంచులను పనులు చేయకుండా అభివృద్దిని అడ్డుకున్నది మీరు కాదా అంటూ విమర్శించారు. భూముల పేరిట కోట్ల రూపాయలు దండుకున్న వ్యవహారాన్ని సిట్టింగ్జడ్జితో విచారణ చేయాలని, మీలాగా తాము మాటలు చెప్పలేదని ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు సిద్దం చేసి ఉంచామని, ఎన్నికల సంఘం అమోదంలభించగానే అ ప్రక్రియ మొదలవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచులు బంటు కిరణ్, చల్లా అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్అధ్యక్షుడు గాలం వేణు, పవన్నాయక్, కోటిరెడ్డి, శివనాయక్,సురేష్, మంగ్తా,కోటయ్య,నెహ్రు, నాగు, శివనాయక్పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

*మాడుగులపల్లి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.*

హలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్ గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ వైద్యుల పై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేయాలని ఉమ్మడి మండల



కేంద్రం నుండి హైదరాబాదుకు బయలుదేరిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ మండల అధ్యక్షులు నూకపంగా శ్రీనివాస్ జిల్లా నాయకులు నిమ్మల వెంకన్న ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు భారీగా తరలినారు అనంతరం మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని నిలిపిన ట్రైనింగ్ ను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ షేక్ రసూల్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి పొదిల నాగరాజ్ ఒగ్గు నరసయ్య భాస్కరాచారి లక్ష్మణ్ రమణ ఆసిఫ్ లక్ష్మీనారాయణ వెంకటాచారి షేక్ అక్బర్ మంగా మహేష్ గుర్రం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి పూజలు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెంలో శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం మహిళలందరూ బోనం ఎత్తారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామస్తులందరూ ప్రత్యేక పూజలుచేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## స్త్రీ నిధి లోన్ రికవరీ డ్రైవ్ నిర్వహిస్తున్న ఏపీఎం.

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త.*

మండలం లోని, కుక్కడం గ్రామంలో సంఘ బంధం, రెండు, మూడు, క్రానిక్ లకు సంబంధించి న, సభ్యుల ఇండ్ల వద్దకు వెళ్లి, కట్టాల్సిన, స్త్రీ నిధి ఓవర్ డ్యూ రికవరీ లపై, స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించిన, ఏపీఎం బాష పాక చంద్ర శేఖర్, ఉమా మహేశ్వరీ, సీసీ లు, నాగయ్య, స్వాగత్ రావు, మహిళా సంఘం సభ్యురాళ్లు తదితరులున్నారు.




## స్థానిక సంస్థల గెలుపుకై పని చేయాలి

### కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి.



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త.**మండలంలోని, పూసల పాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, పార్టీ గెలుపుకు, ప్రతి కాంగ్రెస్ నాయకుడు సమిష్టి గా కృషి చేయాలనీ మాట్లాడారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ లో కాంగ్రెస్ జెండా ఎగురా వేయాలని, ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించి రానున్న స్థానిక ఎన్నికల్లో, పార్టీ పటిష్టతకు, పార్టీ గెలుపుకు సమిష్టి గా కృషి చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ప్రత్యేక పూజలు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండలంలోని సత్యం పాడు తండా గ్రామంలో గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని, మారెమ్మ తల్లిగుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ మహోత్సవంలో భాగంగా మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ఆలయ పూజారి ఇస్లావత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలోశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన తుల్జా భవాని, మారెమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, పాడి పంటలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్, బ్లాక్, మం డల కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అనుముల అనంతరెడ్డి, మార్తి భరత్ రెడ్డి, మైలారు శెట్టి సైదయ్య, ఆలంపల్లి జానయ్య, అనుముల వెంకట్ రెడ్డి, కసిరెడ్డి నరేష్,మోతిలాల్, పద్మ హనుమంతు, పాండు నాయక్, బాలకృష్ణ తదితరులున్నారు.

## కళ్యాణం...కమనీయం.

### ఆధ్యాత్మిక శోభతో కళ్యాణోత్సవ వేడుకలు.

**త్రిపురారం.ప్రభాతవార్త:**



మండలంలోని బాబాసాయిపేట గ్రామంలో వేంచేసి ఉన్న సత్యభామ రుక్మిణి సమేత శ్రీ మువ్వ వేణుగోపాలస్వామి త్రయోహానిక కళ్యాణ మహోత్సవ వేడుకలు దేవస్థాన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కనగాల రాజశేఖర్ శర్మ పర్యవేక్షణలో యాగ్ని కులు కారంపూడి వంశీకృష్ణమాచార్యుల ఆధ్వర్యం లో ఈనెల 16 నుండి 19 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా అసాంతం ఆధ్యాత్మిక శోభతో కళ్యాణ వేడుకలు కమనీయంగా నిర్వహించారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో భాగంగా జరిగిన వేడుకల్లో గ్రామ ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల ప్రజలతోపాటు బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మహా శివరాత్రి మేళ్లచెరువు జాతరకు భారీ ఏర్పాట్లు


- దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శివలింగం
- భారీ స్థాయిలో 9 లైటింగ్ ప్రభలు
- ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందేలు, కబడ్డీ పోటీలు
- భజన కోలాటముల పోటీలు
- రాత్రింబవళ్లు అన్న ప్రసాద వితరణ
- రూ.కోటి నిధులను కేటాయించిన ఉత్తమ్
- 5 రోజులు నిరంతర అభిషేకములు




**మేళ్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతరకు భారీ స్థాయిలోఏర్పాట్లకు సిద్ధం చేశారు. ఈనెల 26వ తేది బుధవారం నుంచి మార్చి 2వ తేది 5 రోజులపాటు తిరునాళ్ల జాతరలో తెలుగు





రాష్ట్రాల నుంచి సుమారు 5 లక్షలమంది భక్తులు పాల్గొంటారు. ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందేలు, రాత్రింబవళ్లు ఉత్సాహభరితంగా కొనసాగుతాయి. గెలుపొందిన ఎద్దుల యజమానులకు ట్రాక్టర్లు, బుల్లెట్లు మరియు లక్షలాది నగదును బహుమతులుగా అందజేస్తారు. ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు రాత్రింబవళ్లు ఉత్సంఠభరితంగా కొనసాగుతాయి.భజన కోలాటములు పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు 5 రోజులపాటు నిర్విరామంగా కొనసాగుతాయి. ఆలయ అభివృద్ధికి లక్షలాది మంది భక్తులకు సౌకర్యాలు, ఏర్పాట్లు, నిరంతరం అన్నప్రసాదం కోసం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.కోటి ప్రత్యేక నిధులను మంజూరు చేయించారు. శిరస్సున గంగతో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శివలింగమునకు నిరంతరంగా అభిషేకములు, అర్చనలు నిర్వహిస్తారు. 26వ తేది బుధవారం మహాశివ రాత్రి తొలి అభిషేకము తెల్లవారుజామున 3గం.లకు ప్రారంభిస్తారు. తొలి అభిషేకములో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులు పాల్గొంటారు. 5 రోజుల కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిరంతర అభిషేకములు, అర్చనలు, శివపార్వతుల ఎదుర్కోళ్ల ఉత్సవం, కళ్యాణ మహోత్సవం , వివిధ హోమములు, వివిధ యాగములు, రథోత్సవం , ప్రభోత్సవం, గ్రామోత్సవం, పవళింపు సేవా మహోత్సవం ,బహు మతుల ప్రదానోత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ప్రభుత్వ, వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలనుంచి త్రాగునీరు సౌకర్యం, పరిశు భ్రత, మల,మూత్రశాలల నిర్మాణములు, విద్యుత్ సౌకర్యములు, మెడికల్ క్యాంప్‌లు, భారీ స్థాయి పోలీస్ బందోబస్తు, అన్నప్రసాదా వితరణ ఏర్పాట్లు, ఎద్దుల పదేల, ఆటల పోటీల ఏర్పాట్లు పకడ్బందీగా ముమ్మరంగా జరుగుతునా న్నయి.

**శ్రీస్వయంభు శివలింగం విశిష్టత, మహిమ....**

సుమారుగా 1300 సంవత్సరాల క్రితం మేళ్లచెరువు గ్రామంలో స్వయంభు శివలింగంగా సుమారు అడుగు ఎత్తుగల శివలింగంతో, శిరస్సున గంగతో స్వయంగా స్వామివారు అమ్మవారు వెలిశారు. భక్తుల కలలోకి వచ్చి స్వామివారు, అమ్మవారు చెప్పడంతో స్థానిక భక్తులు, గ్రామ ప్రజలు స్వయంభు శివలింగంను గుర్తించి వెంట వెంటనే ఆలయ నిర్మాణం చేశారు. ఒక్క బొట్టుతో సుమారు అడుగు ఎత్తుతో వెలిసిన శివలింగం నేటికి సుమారు 5 అడుగుల ఎత్తుకు పెరిగి 5 బొట్లు తయా రయ్యాయి. ఇపుడు 6వ బొట్టుకు తయారవుతుంది. ఈ ఆరు బొట్లు భక్తులకు స్వయంగా కనపడుతుంటాయి. ఇదికాక శివలింగం ముందు భాగంలో శివుడు,వెనుక భాగంలో పార్వతిదేవి స్పష్టంగా కనపడుతుంటారు. ఇవిగాక శివలింగం పైభాగం నుంచి ప్రపంచంలో, కలియుగంలో ఎక్కడా లేనివిధంగా గంగాజలం తీస్తు ఉంటే వస్తు ఉంటుంది. శివలింగం పైభాగంలో చేతివేళ్లు పట్టే రంధ్రం ఉంది. అట్టి పైభాగం నుంచి చేతితో తీస్తా ఉంటే గంగాజలం వస్తూ ఉంటుంది. తీయడం ఆపివేస్తే ఆగిపోతు ఉంటుంది. ఇంతటి మహిమ ప్రపంచంలో ఎక్కడా లేదని అనుభవంగల పీఠాదిపతులు తెలియజేశారు. ఆలయ అర్చకులు ఈ గంగాజలంను చేతితోతీస్తూ భక్తుల శిరస్సులో చల్లుతుంటారు. ఇట్టి పవిత్రమైన గంగాజలంను భక్తులకు తీర్థంగా ఇస్తూ ఉంటారు. లక్షలాది మంది భక్తులు చాలా భక్తి శ్రద్ధలతో స్వయంభు శివ లింగంను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు కల్పించడంలో మంత్రి ఉత్తమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. 5రోజుల పాటు ఆర్టీసివారు వందలాది ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలవారు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి మేళ్లచెరువులో మహాశివరాత్రి జాతర లక్షలాది మంది భక్తులతో అంగరంగ వైభవంగా కనువిందుల పండువగా జరుగుతుండం ఇక్కడి ప్రత్యేకత. ఈ జాతర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కోదాడ వైపు నుంచి హుజూర్‌నగర్ వైపు నుంచి, జగ్గయ్యపేట వైపు నుంచి, మట్టపల్లి కృష్ణనది బ్రిడ్జిపై నుంచి విస్తృతమైన రవాణ సౌకర్యాలు ఉనా న్నయి. మహా శివరాత్రికి ముందురోజు గ్రామంలో లైటింగ్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా కొనసాగుతాయి. మహా శివరాత్రిరోజు ఆలయ ప్రాంగణంలో 9 లైటింగ్ ప్రభలను ఒకేచోటులో ఉంచి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వ హిస్తారు. లైటింగ్ ప్రభల వద్ద రాత్రి మొత్తం సుమారు 2 లక్షల మంది భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తారు.

## శివరాత్రి జాతరలో రూ.కోటి నిధులను సద్వినియోగం

**- ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి**

**మేళ్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం జరిగిన ధర్మకర్తల పాలకవర్గం సమావేశంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి జాతరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.కోటి నిధులను ఏర్పాటు చేశారని, అట్టి నిధులను సద్వినియోగం చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.కోటి నిధులను జిల్లా కలెక్టర్ వివిధ కార్యక్రమాలకు, వివిధ శాఖలకు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఆదేశాలు అందజేశారని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్తరం వైపు రాజగోపురం నిర్మాణమునకు రూ.40 లక్షలు, జాతర 5 రోజులు అన్నప్రసాద వితరణకు రూ.25 లక్షలు,5 రో జులపాటు దేవాలయంను పూలతో అలంకరణకు రూ.3 లక్షల దేవాదాయశాఖకు కేటాయించారు. ఎద్దుల పందేలవద్ద ఏర్పాట్లకు స్టేజికి, టెంట్లకు, బారికేడ్లకు, ఎల్ ఈడితెరలు, టి.విలకు, మొబైల్ టాయ్‌లెట్లకు, కొత్త కొత్త సిసి కెమెరాలకు, స్టాపర్లకు, శానిటేషన్‌కు, వివిధ సౌకర్యాల ఏర్పాట్లకు, పంచాయితీరాజ్ శాఖకు రూ.25 లక్షలు కేటాయించారు. త్రాగునీరు, వివిధ ఏర్పాట్ల కోసం ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ శాఖలకు రూ.7లక్షలు కేటాయించారు. మొత్తంమీద కలెక్టర్ ఆదేశాలు ప్రో సీడింగ్స్ ప్రకారం ఎండోమెంట్ శాఖకు రూ.68 లక్షలు, పంచాయితీరాజ్‌శాఖకు రూ.25 లక్షలు, మిషన్ భగీరద, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖకు మొత్తం రూ.కోటి నిధులను ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఈ రూ.కోటి నిధులను సద్వినియోగం చేయాలని ధర్మకర్తలు, పాలకవర్గం, చైర్మన్ ముక్తకంఠంతో కోరుతూ తీర్మానం చేశారు. నిధులు దుర్వి నియోగం జరగకుండా చూడాలని చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు, గ్రామపెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, జాతర కమిటిల సభ్యులు, ఆలయ అధి కారులు, ఆలయ అర చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘనంగా హనుమా చాలీసా పారాయణములు**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, పుష్పమాలలతో అలంకరణ,అభిషేకములు, సహస్రనామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి.

## సీతారాంను కలిసిన పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మహేశ్వరంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి యువ క్రాంతి బుణ్యాధి శిక్షణా తరగతుల మూడో రోజులో భాగంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న జాతీయ యువజన కాంగ్రెస్ శిక్షణ ఇంచార్జీ సీతారాంను యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌లో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపినట్లు మౌనిక రమేష్‌గౌడ్ తెలిపారు.

## చౌటుప్పల్‌లో ఎమ్మెల్సీ కవితకు బిఆర్‌ఎస్‌వి నాయకుల స్వాగతం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

పెద్దగట్టు జాతకు వెళ్తున్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు చౌటుప్పల్‌లో మంగళవారం బిఆర్‌ఎస్‌వి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద కవిత వస్తున్న సమాచారంతో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, బిఆర్‌ఎస్‌వి నాయకులు స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ముటుకుల్లోజు రాఘవ, తూర్పునూరి నర్సింహా, మహ్మద్ ఫరాన్, ఇమ్మడి ఈశ్వర్, సిల్వేరు విజయ్‌కుమార్, పన్నాల శశిధర్‌రెడ్డి, గంగదేవి శివ, ఊదరి రాకేష్, కోడూరి చరణ్, ఇమ్రాన్, శ్యామల చింటూ తదితరులున్నారు.

## చదువుతో పాటు ఆటా.. పాటల్లో రాణించాలి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం తమ ప్రతిభను చాటుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ట్రినిటీ పాఠశాల ప్రైమరీ సెక్షన్ విద్యార్థులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్-2025ను ఆయన మంగళవారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటా.. పాటలల్లో సైతం తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. దీంతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యంను పెంపొందించుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబుల్ ప్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్యా రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువుల కొష్టాల నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**మేళ్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మండలంలోని వెంకట రామాపురం గ్రామంలో మంగళవారం ఉపాధిహామీ నిధులతో మంజూరైన పశువుల కొష్టాల నిర్మాణ పనులను, కంపచెట్ల తొలగింపు పనుల ను సోమవారం ఉపాధిహామీ ఏపివో కనెకంటి శైలజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపివో మాట్లాడుతూ వెంకటరామాపురం గ్రామానికి ఉపాధి హామీ నిధులతో రైతులకు 24 పశువుల కొష్టాలు మంజూరయ్యాయని, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్య క్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్,అల్లుబెల్లి సందీప్‌రెడ్డి,అశ్వని,నాగరాజు,శంభమ్మ, కోటేశ్వరితోపాటు రైతులు పాల్గొన్నారు.

## దళితుడి హత్య కేసులో 17 మందికి జీవిత ఖైదీ

*అడ్డగూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*



పాత కక్షల విషయంలో దళితుడిని హత్య చేసిన 17మంది జీవిత ఖైదుతో పాటు రూ.6వేల జరిమానా విధిస్తూ నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ స్పెషల్ సేషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది. అడ్డగూడూరు మండలం ఆజీంపేట గ్రామానికి చెందిన బట్ట లింగయ్య అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి హత్య కేసులో జైలుకు వెళ్లి బెయిల్ పై తిరిగి వచ్చారు. ఆ పగను మనసులో ఉంచుకున్న అతడి కుటుంబ సభ్యులు, యాదవ కులస్తులు 2017 దసరా పండుగ సందర్భంగా జరిగే ఉత్సవాల్లో పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో పాత కక్షలు మనసులో పెట్టుకుని బట్టలింగయ్యను విచక్షణ రహితంగా, సామూహికంగా, భౌతిక దాడులు చేయడంతో తీవ్ర గాయాల పాలైన బట్ట లింగయ్య మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పుడు పోలీసులు కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కేసు తీర్పుపై నల్లగొండ ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్టు తీర్పు వెలువరించింది. నిందితులు పండుగ రామస్వామి,పండుగ సాయిలు, పండగ రాములు, పండుగ మల్లేష్, పండుగ యాదయ్య, బండగొర్ల రాజు, జక్కుల రమేష్ , పండుగ నరసయ్య, పండుగ సత్యనారాయణ, బండగొర్ల నాగమ్మ, పండుగ శ్రీను, పండగ మల్లయ్య, పండుగ లింగయ్య, జక్కుల లచ్చయ్య, పోలేబోయిన లింగయ్య, నిందితుల్లో ఒకరు చనిపోగా 17 మందికి జీవిత ఖైదు తో పాటు రూ.6 వేల జరిమానా వింధించింది. కేసును ఛేదించిన పోలీసులను కోర్టు అభినందించింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తాం

### బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

*గుండాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేసి అఖండ విజయంతో గెలుస్తారని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన గుండాల మండల పరిధిలో ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ రెడ్డి గెలుపు కోసం ప్రచార నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మండలంలో ఉమ్మడి నల్లగొండ ,ఖమ్మం, వరంగల్ జిల్లా ల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పులి సరోత్తమ రెడ్డి గెలుపు కోసం అనంతారం ,వెల్మజాల, సుద్దాల ,గుండాల మండల కేంద్రంలోని పలు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసి గెలిపించాలన్నారు . నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ను శాలువా కప్పి స్థానిక బిజెపి నాయకులు సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తా, గుండాల మండల ఉపాధ్యక్షుడు బుక్క చంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శులు పింగళి విజయభాస్కర్ రెడ్డి, నిమ్మల అవినాష్ రెడ్డి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డుపల్లి రేణుక, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కాలి శీను ,బీజే వై ఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, నూనె గూడెం బూత్అధ్యక్షుడు కప్పరి నాగిరెడ్డి ,బూత్ అధ్యక్షులు యమ గాని బాలయ్య, ఎలిమిటి ఎల్లయ్య ,వెంపటి సురేష్ ,నరేష్, రొయ్యల ఉపేందర్, అండెం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*బొమ్మలరామారం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి యువ నాయకుల ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో, చీకటిమామిడి హై స్కూల్, బొమ్మలరామారంలోని మోడల్ స్కూల్ , గవర్నమెంట్ జూనియర్ కాలేజీలోని విద్యార్థులు తో సాంస్క ృతిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లంబాడి హక్కుల పోరాట సమితి బోనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి,బిజెపి మండల అధ్యక్షులు వినోద్ నాయక్,లు మాట్లాడుతూ సేవాలాల్ చూపిన మార్గాన్ని ఆచరించాలని, ఆయన త్యాగాలను విద్యార్థులకు తెలియజేశారు, బంజారా చరిత్ర విద్యార్థులకు వివరించారు, పేదింటి బతుకులు మారాలంటే చదువుని ఆయుధంగా చేసుకొని మన జీవితాలు మార్చుకోవాలని తెలియజేశారు, బంజారా సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ కోరారు, విద్యార్థులకు ఇది పరీక్షల సమయం కావున మీరు పరీక్షల దృష్టిపెట్టి అత్యంత మంచి మార్క్ లు సంపాదించాలని, జీవితంలో అత్యున్నత లక్ష్యం పెట్టుకుని ఆ లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని, ఎలాంటి చెడు అలవాట్లకు, వ్యసనాలకు వెళ్లకుండా క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేర విధంగా లక్ష్యసాధన ఏర్పరచుకోవాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి జీ వి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్,ఎల్ హెచ్ ఎస్ ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సేవాలాల్ సేన యూత్ సభ్యులు తిరుమల గిరి ,గౌరవ అధ్యక్షులు,అశోక్, కుమర్, అధ్యకుడు తేజ నాయక్,నరేష్ నాయక్,సాగర్ నాయక్,సాయి నాయక్,రాజశేఖర్ నాయక్,నితిన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు


## రైతు భరోసా,రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

రైతులకు రైతు భరోసా,రెండు లక్షల రుణమాఫీ, వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక సుందరయ్య భవన్ లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని బాలరాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ నేటికీ అమలు చేయలేదని, రైతు భరోసా ఎకరాకి సంవత్సరానికి 15000 ఇస్తామని మాట మార్చి 12000 ఇస్తామని చెప్పినప్పటికీ నేటికీ రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ కాలేదన్నారు. మండలానికి ఒక గ్రామం పైలెట్ గ్రామంగా నిర్ణయించినటువంటి గ్రామాలలో మాత్రమే రైతు భరోసా డబ్బులు ఖాతాలలో పడ్డాయని, మిగతా గ్రామాలలోని రైతులకు రైతు భరోసా వేయకుండా కాలయాపన చేస్తున్నారని, రబీ సీజన్ పూర్తయిందని, బోర్లు, బావుల కింద 15 రోజుల్లో వరి కోతలు రానున్నప్పటికీ రైతు భరోసా డబ్బులు వేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రుణమాఫీ, రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.15 రోజుల్లో వరి కోతలు రానున్నందున మార్చి రెండవ వారంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. రైతులు దళారులతో మోసపోకుండా అధికారులు రైస్ మిల్లర్స్ తో ముందస్తు సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి జహంగీర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మంగ నరసింహులు, బూరుగు కృష్ణారెడ్డి, కోట రామచంద్రారెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, కందడి సత్తిరెడ్డి, చీరిక అలివేలు నాయకులు చీరిక సంజీవరెడ్డి, పొట్ట శీను, మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

*బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

వ్యక్తిగత కక్షతో ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి అదనపు జ్యుడీషియల్ కోర్ట్ న్యాయమూర్తి దోషిగా నిర్ధారిస్తూ నిందితుడికి జీవిత ఖైదుతో పాటు 20 వేల రూపాయల జరినామ విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి తన భార్యకు తనకు మధ్య దూరానికి కారణమయ్యాడని భావనతో హత్య చేసిన సంఘటనలో స్టేషన్ లో 177/2016 లో మగ్ధంపల్లి గ్రామానికి చెందిన శెట్టి శ్రీశైలం పై కేసు నమోదయినట్టు తెలిపారు. మంగళవారం ప్రాసిక్యూటర్ దామోదర్ రెడ్డి వాదనలు వినిపించిన పిదప శిక్ష ఖరారు చేసినట్లు సిఐ తెలిపారు.

## సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్


*గుండాల ,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*



గుండాల మండల వ్యవసాయ రైతులకు తలాపున ఉన్న నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేసి వ్యవసాయ రైతాంగం ను ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన గుండాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు .అర్హులైన రైతులందరికీ సకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో పాటు అర్హులైన వారందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .గుండాల మండల వ్యవసాయ రైతాంగం సాగు నీరు లేక చిరు పొట్ట దశకు వచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయని, తక్షణమే నవా బ్ పేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి మండల పరిధిలోని వెల్మజాల, కొమ్మాయిపల్లి ,సీతారాంపురం, మరిపడిగ, గుండాల, నూనె గూడెం, తుర్కల షాపురం, వస్తా కొండూరు గ్రామాల చెరువులను నింపి వ్యవసాయ రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రుణమాఫీ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు పథకాల అమలులో భాగంగా గ్రామాల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులన్నిటిని పరిష్కరించేందుకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నా రు. మండలానికి ఒక గ్రామం కాకుండా అన్ని గ్రామాల్లో ఎన్నికలు ఇచ్చినా హామీల అమలు లో భాగంగా గ్రామసభలు నిర్వహించి ప్రజాపాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులన్నీ పరిష్కరించాలన్నారు .ఆయన వెంట బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తా ,నాయకులు బుక్క చంద్రశేఖర్ ,పింగళి విజయభాస్కర్ రెడ్డి ,నిమ్మల అవినాష్ రెడ్డి ,బొడ్డుపల్లి రేణుక, కాలి శీను, మచ్చ వివాకర్ రెడ్డి ,గంగాపురం రమేష్ ,కప్పర నాగిరెడ్డి,యమ గా ని బాలయ్య తదితరులున్నారు.

## జీనియస్ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*



జీనియస్ పాఠశాలకు చెందిన ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులు మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా భువనగిరి హెడ్ పోస్ట్ ఆఫీస్, రైతు బజార్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పోస్ట్ ఆఫీస్ యొక్క ప్రాముఖ్యతను , రైతు బజార్ లో జరిగే క్రయవిక్రయాలను గురించి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బి. స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి క్షేత్రస్థాయి పర్యటనలు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయులు తులసి, రాణి, మంగ, స్వాతి, రిజ్వాన, సౌజన్య, దీప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలి

**-సాగునీరు లేక ఎండుతున్న పంటలు**
**-రైతుల సమస్యలు పట్టని ప్రభుత్వం**
**-ఎమ్మెల్సీ కవిత**

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట): ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో



పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు. తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం నాడు పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతుల కోసం ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదో చెప్పాలని మంత్రి ఉత్తమ్ కు సవాలు విసిరారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు. పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నా యంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుందని స్పష్టం చేశారు. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. "14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలి" అని సవాలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మతకల్లోలం లేని ప్రాంతమే లేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నదని ఎత్తిచూపారు. గందరగోళం.. కాకిలెక్కలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని చెప్పారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు. రైతులను కూడా మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతున్నారని విరుచుకు పడ్డారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లికి కవిత బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనం ఎత్తుకుని ఆలయం వద్దకు చేరుకున్న కవితకు పూజారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు తెలిపారు. చౌడమ్మ తల్లికి బోనం చెల్లిండం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. సమ్మక్క సారక్క జాతర తరువాత రెండో అతి పెద్దదైన లింగమంతుల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. కేసీఆర్ హయాంలో జాతరకు రూ.14 కోట్ల నిధులు కేటాయించి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రభుత్వం కూడా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం అని కవిత పేర్కొన్నారు.

# నీటి సమస్య తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట):




రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూన్నామన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పాల్రాజ్ , పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, నీటి పారుదల, అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అట వస్తువులు పంపిణీ

తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బండ్ల పల్లి ప్రాథమిక పాఠశాలలో రేవూరి రమణారెడ్డి సహకారంతో స్పోర్ట్స్ కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశ్, సెక్రటరీ గణేష్ ట్రెజరర్ డాక్టర్ రమేష్ ,మరియు లయన్ బుక్క శ్రీనివాస్ , సత్యనారాయణ పాల్గొన్నారు.

## బోల్తాడిన లారీ కొబ్బరికాయల లారీ బోల్తా

ఇద్దరి గాయాలు

తిరుమలగిరి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని లారీ బోల్తాబడి ఇద్దరికీ గాయాలైన సంఘటన చోటుచేసుకుంది పాలకొల్లు నుంచి ఆలేరుకు కొబ్బరి కాయల లోడుతో వెళుతున్న లారీ తిరుమలగిరి ఊరు బయట బోల్తా పడడంతో శేఖర్ కుమార్ లకు తీవ్ర గాయాలయ్యాయి గాయాలైన వారికి నాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న యాదగిరి అటు నుంచి వస్తుండడంతో శతకాత్రులను లారీలో నుండి బయటికి తీయడంతో వారికి ప్రోస్టేడ్ చేశారు అనంతరం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి పంపించారు ప్రభు కుమారుకు తలకు బలమైన గాయం తగలడంతో సీరియస్ గా ఉండడంతో హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడని పోలీసులు తెలిపారు పాలకొల్లుకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తిరుమలగిరి పోలీసులు తెలిపారు.

## పరామర్శ

మద్దిరాల /ఫిబ్రవరి 18: ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ బిఆర్ఎస్ నాయకురాలు జలగం అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ మంగళవారం నాడు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శి 10వేల రూపాయల ఆర్థిక సాయం చేసినారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్, విష్ణువర్ధన్ రెడ్డి యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్

మద్దిరాల /ఫిబ్రవరి 18: ప్రభాత వార్త:



మండల పరిధిలోని తూర్పు తండ ఆవాస ప్రాంతమైన పిర్యానాయక్ తండా గ్రామ మాజీ సర్పంచ్ భూక్య లక్ష్మి వీరన్న దంపతుల కుమారుడు నేహాంత్ రామ్ అన్న ప్రసన్న మహోత్సవంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిలకర చంద్రమోళి, లౌడ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## శ్రీవాణి పాఠశాలలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించిన యులిప్స్ స్కిల్ దర్బార్

ఆకట్టుకున్న సాంకేతిక విద్య ప్రదర్శన

నేరేడుచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:





నేరేడుచర్ల లోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యులిప్స్ స్కిల్ దర్బార్ లో విద్యార్థినీ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందించే విధంగా శిక్షణ ఇచ్చారు, ఈ పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత సాంకేతిక విజ్ఞానాన్ని ప్రయోగపూర్వకంగా విద్యార్థిని విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో యులిప్స్ అంతర్జాతీయ విద్యా రంగ సంస్థసహకారంతో 6నెలలుగాసాంకేతిక నైపుణ్య విద్యపై శిక్షణ ఇచ్చారు, మంగళవారం శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులచే సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు కంప్యూటర్ ద్వారా శిక్షణ పొందిన సాంకేతిక విద్యతో అన్ని రంగాలలో సులభతరంగా పరిష్కరించిన సమస్యల ప్రదర్శన, అంతేకాకుండా వివిధ రంగాలలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకట్టుకోగా అభినందించారు, మొదట యులిప్స్ దర్బార్, సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభ సమావేశంలో నేరేడుచర్ల పాలకీడు గరిడేపల్లి మండలాల విద్యాధికా రులు పి సత్యనారాయణ రెడ్డి, కాటయ్య, పొనుగోటి చత్రు నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక రంగంలో విద్యతో పాటు సాంకేతిక నైపుణ్య విద్యను శ్రీవాణి పాఠశాల యాజమాన్యం అందించడం అభినందనీయం అన్నారు, ఈ సాంకేతిక నైపుణ్య విద్య ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగై ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, విద్యార్థులలో చైతన్యం పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు, శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాం రెడ్డి మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా పాఠశాల స్థాయి నుండి తమ పాఠశాలలో సాంకేతిక నైపుణ్య విద్యపై శిక్షణ ఇస్తున్నామన్నారు, తాము ఈ శిక్షణ ప్రారంభించే సమయంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 5 వ పాఠశాల అని పేర్కొన్నారు, ఆర్థిక భారమైనప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు కోసం యులిప్స్ సహకారంతో ఈ శిక్షణను చేపట్టామని తెలిపారు, గ్రామీణ ప్రాంతమైన నేరేడుచర్ల లో పట్టణ ప్రాంత విద్యార్థుల కు దీటుగా సాంకేతిక విద్యను అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు, ప్రతి పాఠశాలలో సాంకేతిక విద్య ను అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో యులిప్స్ జనరల్ మేనేజర్ అభిషేక్ గంగులి, రీజినల్ మేనేజర్ సుప్రియ, యులిప్స్ ప్రతినిధి శ్రీకాంత్, పాఠశాల సిబ్బంది షాబు, చారి తదితరులు పాల్గొన్నారు

## ఫ్యాడ్‌లు, పెనులు పంపిణీ

మద్దిరాల /ఫిబ్రవరి 18 :ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లోని 10వ తరగతి చదువుతున్న 40మంది విద్యార్థినిలకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి సహకారంతో పరీక్షా ప్యాడ్లు,పెన్నులు, స్కేళ్లు అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సభ్యులు మరికంటి అశోక్, లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయురాలు సుభాషిని, సరిత, షాహెరా, రాజేశ్వేరి, ధనలక్ష్మి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అనిల్ కుమార్

నేరేడుచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :




నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకబుడ్డి అనిల్ కుమార్ యాదవ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు, ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ కుమార్ అత్యంత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు, రాష్ట్రస్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 30 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేయగా అనిల్ కుమార్ ప్రదర్శించిన కబడ్డీక్రీడ ప్రతిభతో తెలంగాణ పురుషుల సీనియర్ జట్టుకు ఎంపిక కాగా ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు, అనిల్ కుమార్ కల్లూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుడ్డి గోపి పద్మల కుమారుడు, గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు, నిరుపేద గ్రామీణ ప్రాంతానికి చెందిన అనిల్ కుమార్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికై కబడ్డీ కూత అంటే కల్లూరు గ్రామం అని నిరూపించండం పట్ల గ్రామస్తులు పరిసర ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు

## ఉల్లాసంగా ఉత్సాహంగా గురుకుల



## పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు

నేరేడుచర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలోని గుడుగుంట్ల పాలెం మహాత్మ జ్యోతిబా ఫూలే సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం వార్షికోత్స వము, వీడ్కోలు సమావేశసంబరాలను అత్యంత ఉత్సా హంగా ఉల్లాసంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్స రం, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు కళాశాల, పాఠశాలలో విద్యను అభ్యసించిన అనుభూతులను అనుభవాలను తోటి విద్యార్థినులతో అధ్యాపకులతో గుర్తు చేసుకున్నారు, అనంతరం తెలంగాణలోని భిన్న సంస్కృతులను తెలియజేసే విధంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి, విద్యార్థినిల ఆట పాటలతో గురుకుల పాఠశాల ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురగి సైదులు, ఎస్ ఐ రవీందర్, మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కే అనుకరణ, అసిస్టెంట్ ప్రిన్సిపల్ ఎం సుజాత, డిప్యూటీ వార్డెన్ స్వాతి, పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## ఎఐటియుసి మద్దతు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్ కాస్టులలో ఓబి కాంట్రాక్టు కంపెనీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నారని, వారి సమ్మెకు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి తరుపున ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి మద్దతు తెలియజేస్తూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు గాని, 22 జీవో ప్రకారం వేతనాల హామీని నెరవేర్చాలని, కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఎఐటియుసి పక్షాన కోరారు. లేకపోతే సింగరేణి యాజమాన్యంపై ప్రత్యక్ష పోరాటాలకు ఎఐటియుసి యూనియన్ సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం, ఓబి కాంట్రాక్టు కంపెనీలు చొరవ తీసుకుని సమ్మెకు ముగింపు పలకాలని ఆయన కోరారు.

.

## ఘనంగా ఐ ఎన్ టీ యూ సీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణంలో మంగళవారం మిర్యాలగూడ రోడ్డులో గల చింతల మిల్లు ఆవరణం లో ఐ ఎన్ టి యు సి జాతి అధ్యక్షుడు కార్మిక నాయకుడు జి. సంజీవరెడ్డి జన్మదిన రోజు వేడుకలను ఘనం గా నిర్వహించారు. స్థానిక ఇటుక బట్టి కార్మికుల సమక్షంలో ఈ జన్మదిన వేడుకలు నియో జకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్వర్యంలో బెల్లంకొండ గుర వయ్య అధ్యక్షతన నిర్వహిం చారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి కేక్ కట్ చేసి కార్మిక పక్షపాతి డాక్టర్ జీ. సంజీవరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసారు.స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధినాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ రాహుల్ గాంధీ ల నాయకత్వంలో కార్మికుల జీవన విధానమే. ఏజెండాగా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. 97 ఏళ్ల వయసులో సైతం కార్మికులసంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న నాయకుడు సంజీవరెడ్డి నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశాభావం వ్యక్తం వ్యక్తం చేస్తూ ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి తో ఐ ఎన్ టి యూ సి జాతీయ కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ నాయకత్వన ఐఎన్టియుసి బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి గుంటిక కరుణాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, గోదామ్స్ యూని యన్ అధ్యక్షులు కందుల వెంకన్న. ఫ్రూట్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్. పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు. కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పాలకురి లాలుగౌడ్, పెట్టి వేండర్స్ యూనియన్ అధ్య క్షులు జాన్ సైదా యూనియన్ ప్రధాన కార్యదర్శి లలిత,గడ్డం నాగరాజు, బ్రిక్స్ యూనియన్ అధ్యక్షురాలు నాగమణి, యాక మ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు

## సంత్ సేవాలల్ మహరాజ్ 286వ జయంతి విజయవంతం చేయండి.

తిరుమలగిరి ఫిబ్రవరి18 ప్రభాతవార్త:



నేడుతుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగే గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని విజయవంతం చేయాలని సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి తిరుమలగిరి మండల కమిటీ గౌరవాధ్యక్షులు ధరావత్ జుమ్మి లాల్ నాయక్ , అధ్యక్షులు బానోతు రాములు నాయక్ కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని బ్రిటిష్ పాలకుల మత ప్రచారం వల్ల ఇబ్బందులకు గురైన బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికి అవతరించిన సేవలాల్ మహారాజ్ బోదనలు అందరికీ అనుసరణీయమని వారు తెలిపారు. గిరిజన ఆరాధ్య దైవం ఆ మహానీయుడి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ 286 వ జయంతి ఉత్స వాలు సంధర్భంగా గిరిజన బిడ్డలకు , బందు మిత్రులకు అందరికి శుభాకాంక్షల తెలుపుతూ నేడు ఉదయం 9 గంటలకు ఉత్స వ వేదిక సిరి ఫంక్షన్ హాల్ తుంగతుర్తి లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్స వా కార్యక్రమం ఉన్నది కావున బంజారా గిరిజన బిడ్డలు నాయకులు గిరిజన ప్రభుత్వ ఉద్యోగస్తులు మేధావులు అందరూ సకాలంలో పాల్గొని జయంతి ఉత్స వాలను విజయవంతం చేయాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో, కార్యదర్శి బానోతు కిస్టూ నాయక్, ఉపాధ్యక్షులు గుగులోతు హీరు నాయక్, మోహన్ నాయక్, రవి నాయక్, సలహాదారులు గుగులోతు భాస్కర్ నాయక్, రామోజీ, ఎస్టి సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, లక్ష్మణ్ , భాగ్య నాయక్, జైపాల్ నాయక్, సుధాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి

రాచకొండ సిపి సుధీర్ బాబు

బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాచకొండ సిపి సుధీర్ బాబు పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మంగళవారం రాచకొండ సి పి సుధీర్ బాబు సందర్శించి పరిశీలించారు. ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సి పి సుధీర్ కుమార్ ను సన్మానించారు. అనంతరం ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి ఆలయ ఉత్సవ కమిటీ తో మాట్లాడారు. శాంతి భద్రతలు కాపాడమే పోలీసుల లక్ష్యం అని తెలిపారు. శాంతిభద్రతల కోసం కావాల్సిన అంత పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలు శాంతి సామరస్యతను కాపాడుతూ బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని భక్తులకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ కావలసిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎం. రాజేష్ చంద్ర, సీఐ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి సిఐ మధుసూదన్, ఎస్సై రమేష్, ఈవో జి. నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సంది గారి బస్వయ్య, సభ్యులు ఆల్వ గోపాల్ రెడ్డి ఆలేటి బలరాం వంటల శ్రీశైలం యాదవ్ నడికుడి వెంకటేష్ కొమ్మగొని భాస్కర్ గౌడ్ గోరుకంటి సుజాత అర్చక బృందం ఝుర్పుల రామ్ సింగ్, పుణ్యా సింగ్, యలమంచి రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉక్కు పాదం: సీపీ సుధీర్ బాబు

ఆలేరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ఇసుక అక్రమ రవాణా చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని రాచకొండ పోలీస్ కమిషనరు జి. సుధీర్ బాబు అన్నారు. ఆలేరులోని పెద్దవాగును మంగళవారం పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ఇసుకు అక్రమ వ్యాఆరానికి ఒడిగట్టే వారు ఏస్థాయిలో ఉన్నా వదల బోమన్నారు. గత ఐదు రోజుల్లో రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో 250 పైగా కేసులు నమోదు చేశామని, 50వేల టన్నుల ఇసుకను పట్టివేశామన్నారు. అక్రమంగా ఇసుకను తరలించడం, డంపు చేయడం, అనుమతికి మించిన పరిమాణంలో ఇసుకను రవాణా చేయడం కూడా నేరంగానే పరిగనిస్తామన్నారు. అక్రమమార్కులపై బీఎన్ స్ సెక్షన్లతో పాటు వాల్టా చట్టం, మైనింగ్ శాఖల చట్టాల కింద కేసులు నమోదు చేస్తామన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతం నుంచి హైదరాబాదు నగరానికి రవాణా చేస్తున్న వాహనాలపై నిఘా పెట్టామన్నారు. అనుమతికి మించిన పరిమాణంలో ఇసుకను రవాణాచేసే వాహనాలు, వాటి యజమానులపై కేసులునమోదు చేస్తామన్నారు. ఇదే సమయంలో స్థానికంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకునే వారిక ఇబ్బందులు కలుగకుండా చూస్తామని, ఇందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా, ఎవరైనా ఇసుకను అక్రమ రవాణా చేసినా, ఇసుక డంపులను ఏర్పాటుచేసుకున్నా పమీపంలోని పోలీసులకు గానీ నేరుగా తనకు గానీ సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట క్రైమ్, ఎస్వోటీ, ఎస్బి, ట్రాఫిక్ పోలీసు విభాగాల డిసిపిలు, స్థానిక ఎస్సై కె.రజనీకర్ ఉన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు గద్దెను నిర్మించాలి

ఉర్కపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను అధికారులు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బిజెపి, విహెచ్పి, కొండాపూర్ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. వెంటనే అక్కడికి యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, యాదగిరిగుట్ట సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, బొమ్మలరామారం ఎస్సై శ్రీశైలం యాదవ్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్ తో సహా 50 మంది పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా నివారింపజేశారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో, తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల నుండి కొండాపూర్ గ్రామంలో గ్రామస్తులు చందాలు వేసుకొని శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం గద్దెను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. అట్టి గద్దెను సోమవారం రాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అట్టి గద్దెను మరల అధికారులు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. లేని పక్షంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, నాయకులు ఆట పెంటయ్య, మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, డొంకన రాజు గౌడ్, విహెచ్పి మండల అధ్యక్షుడు ఇమ్మడి సంతోష్ కుమార్ ,ఆకుల సైదులు, కందుకూరి చిన్న చలమయ్య, సందీప్ చారి ,బానోతు నరేందర్ నాయక్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రమేష్, డొంకెన్ వంశీ, ఎలగల భాను, భానోతు రమేష్, కొండాపురం గోనె కృష్ణమూర్తి, సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మర్కుక్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు అప్పల మల్లేష్, కాసిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ బట్టు శ్రీనివాస్, గోనె విజయ్, కొన్నె కరుణాకర్, లింగాల సత్యం, డొంకెని ప్రభాకర్ ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కళాశాలలో అడ్మిషన్లకై అధ్యాపకుల ప్రచారం

మల్యాల, ప్రభాతవార్త

రానున్న విద్యా సంవత్సరానికి గాను నూతన విద్యార్థి అడ్మిషన్లు సేకరించినందుకు మంగళవారం మల్యాల లో ఎస్ ఆర్ ఆర్ కళాశాల కరీంనగర్ అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కస్తూర్బా కళాశాలలు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించి తమ కళాశాలలో ఉన్న వసతులు అధ్యాప బృందం యొక్క సమర్థత మొదలైన అంశాలను గురించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా నూక పల్లి మోడల్ జూనియర్ కళాశాల, మల్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తాటిపల్లి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, పెగడపల్లి కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల పెగడపల్లి మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులను సందర్శించారు. ఆయా కళాశాలల అధ్యాపకులతో చర్చించి 202526 సంవత్సరానికి గాను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ప్రకాష్ , కట్టా వేణు, డాక్టర్ పడాల తిరుపతి, పన్నాటి శ్రీనివాస్, మల్యాల కాలేజీ ప్రిన్సపాల్ శివరామ కృష్ణా,అధ్యాపకులు పాల్గొన్నారు.

# దక్షిణాఫ్రికాలో స్వేచ్ఛకోసం సుదీర్ఘ ప్రయాణం పుస్తకావిష్కరణ

## నెల్సన్ మండేలా ఆత్మకథ తెలుగులోకి అనువదించిన సీతారామరాజు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి , ప్రభాతవార్త :** నల్లజాతి సూరీడు, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ పురస్కార గ్రహీత నెల్సన్ మండేలా లాంగ్ వాక్ టు ఫ్రీడం పేరుతో ఇంగ్లీషులో రాసిన తన ఆత్మకథను చిట్యాల మండలం లోని నేరడ గ్రామానికి చెందిన రాపోలు సీతారామరాజు స్వేచ్ఛకోసం సుదీర్ఘ ప్రయాణం పేరిట తెలుగులోకి అనువదించి ప్రచురించిన పుస్తకాన్ని ఆదివారం (అక్కడి కాలమానం ప్రకారం) సాయంత్రం 4గంటలకు దక్షిణాఫ్రికాలోని పలువురు తెలుగు ప్రజల సమక్షంలో ఆవిష్కరించారు. దక్షిణాఫ్రికాలో సాఫ్ట్ వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్న ఆయన తెలుగుభాషపై ఉన్న మక్కువతో దక్షిణాఫ్రికాలో తెలుగు సాహిత్యవేదికను నిర్వహిస్తూ తెలుగు సాహిత్య రంగానికి విశేష కృషి చేస్తున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికా నానీల పేరుతో పాటు తన కుమారుడు అద్విక్ రచించిన బాల రామాయణం పుస్తకంలోని లోపాలను సరిచేసి అద్విక్ రామాయణం పేరుతో పుస్తకాలను కూడా ముద్రించారు. పలు సాహిత్య వ్యాసాలను కూడా రాస్తున్నారు. గౌతమ్ లింగా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా హాజరైన వేణు ఎలిగేటి, తాళ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నెల్సన్ మండేలా సాగించిన పోరాటాన్ని సీతారామరాజు చక్కగా అనువదించారని కొనియాడారు. ప్రేమ్ నున్నా మాట్లాడుతూ



సీతారామరాజు రచనాపటిమను అభినందించారు. పుస్తకంలోని అనేక విషయాలను విశ్లేషించారు. గుర్రాల నాగరాజు దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక ఇలాంటి మంచి రచనలు మరిన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. సీతారామరాజుకు అభినందనలు తెలిపిన చిట్యాల సాహితీవేత్తలు నెల్సన్ మండేలా ఆత్మకథను తెలుగులోకి అనువందించిన సీతారామరాజుకు చిట్యాల మండలానికి చెందిన సాహితీవేత్తలు, కవులు, రచయితలు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, కందిమల్ల రాంరెడ్డి, ఎల్లోజు బ్రహ్మాచారి, తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, పగిడిపాటి నరసింహ అభినందనలు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం నూక పల్లి గ్రామానికి చెందిన 8 నెలల గర్భవతి చెవుల మద్ది స్రవంతి తన గర్భంలోని బిడ్డతో సహా ప్రాణాలు పోగొట్టుకోవడం గ్రామంలో విషాదం నెలకొంది, విషయం తెలుసు కున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం నూకపెల్లి గ్రామా నికి చేరుకొని,సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా తన ప్రాగడ సంతాపం తెలియజేస్తూ దహన సంస్కరణ నిమిత్తం 10వేల ఆర్థిక సహాయాన్ని కూడా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందిం చారు, కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ మేనిఫెస్టో పోస్టర్ విడుదల

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలో బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి కి చెందిన పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీకి చెందిన మేనిఫెస్టో పోస్టర్ ను విడుదల చేశారు, అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఓటర్ల ను కలిసి బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకుగాను మొదటి ప్రాధాన్యత గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచార నిర్వ హించారు, నిరుద్యోగులు ప్రజా సమస్యలపై పోరాడి ప్రశ్నించే పెద్దల సభలో ఉండాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి ,బోట్ల ప్రసాద్, సంఘని రవి ,గౌతమ్, సంతోష్, మహేష్, రవి, రాములు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ ,వినోద్ ,అనిల్ గంగాధర్ ,హరీష్ పాల్గొన్నారు,

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి





**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 18**

మంగళవారం నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుద్ధం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వ హించారు. వేసవికాలం ప్రారంభ మైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు. గత ఏడాది మంచినీటి డిమాండ్ ఆధారంగా ఈ సంవత్సరం సైతం తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచినీటి ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. నల్గొండ మున్సిపల్ శివారు కాలనీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని , ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా కు ఎక్కడైన విద్యుత్ సమస్య ఉంటే తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వార్డ్ ఆఫీసర్లు లేదా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించాలని అన్నారు. వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో మాత్రమే వీధి దీపాలు వినియోగించాలని, సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలని చెప్పారు. వనమ హోత్సవం కింద నాటిన మొక్కలు వేసవిలో ఎండల కారణంగా చనిపోయెందుకు ఆస్కారం ఉందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా పారిశుధ్యం తదితర విషయాలలో వార్డు అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు సమస్య ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇటీవల వీఆర్వోల నుండి వార్డ్ ఆఫీసర్లు గా నియమించిన సిబ్బంది వారి పని విధానాన్ని తెలుసుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పురోగతిని ఆమె సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శానిటేషన్ ,తడి చెత్త ,పొడి చెత్త,చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈ ఈ రాములు, ఆర్డబ్ల్యూ ఎస్, మిషన్ భగీరథ, విద్యుత్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజ రయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోమటి రెడ్డి ప్రతీక రెడ్డి జూనియర్ కళాశాల వెనక వైపున ఉన్న అక్క చెలిమ గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను, మర్రిగూడ బై పాస్ లో ఎం ఎన్ ఆర్ గార్డెన్ శనేశ్వర గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను మునుగోడు రోడ్డులో స్వర్గపురి హిందూపూర్ వైకుంఠధామని పరిశీలించారు

# వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 18**

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబం ధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యుత్ సరఫరా పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లాలో వేసవిలో విద్యుత్తు సమస్యలను అధిగమించి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సి ఎస్ కు వివరిస్తూ గత సంవత్సరం విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో అదనపు ఫీడర్ ఏర్పాటుకు గుర్తించడం జరిగిందని , నల్గొండ జిల్లాలో విద్యుత్ కు ఎలాంటి సమస్య లేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఎనిమిది శాతం అదనపు లోడ్ కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు విద్యుత్ సరఫరా ను పర్యవేక్షించేందుకుగాను వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు ఫీడర్ వారిగా విద్యుత్తు పై సమీక్షించాలని, ఎక్కడైనా విద్యుత్తు ట్రిప్ అయినప్పుడు తిరిగి పునరుద్ధరించేందుకు ఎంత సమయం పడుతుందో విశ్లేషించాలని, తాగునీరు పథకాలకు ,ఆస్పత్రులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సమస్యలపై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణం స్పందించి ప్రజలకు ఎప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా పై వివరించాలని తెలిపారు.





రైతు భరోసా సమీక్ష సందర్భంగా వ్యవసాయ యోగ్యం కానీ సబ్ డివిజనల్ సర్వే నంబర్ల డేటాను వారం రోజులలో రైతుభరోసా పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని రిజర్వాయర్లలో సరిపోయినంతగా తాగునీరు , మిషన్ భగీరథ, బోర్లు ,మౌలిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే సక్రమ తాగు నీటి సరఫరాకు జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు తాగునీటి సరఫరాను సమీక్షించాలని, తాగునీటికి సంబంధించి వ్యతిరేక వార్తలు వస్తే వెంటనే స్పందించాలని, నీటి కొరత ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ,మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల వారిగా సమీక్ష నిర్వహించాలని, ప్రతిరోజు ప్రతి ఒక్కరికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామానికి సరిపోయి నంత మేర తాగునీరు అందేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లేని జిల్లాలలో రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని, గ్రామసభలు ,ప్రజా పాలన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించాలని, ఎన్నికలు ఉన్న జిల్లాలలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పంపిణీకి చర్యలు చేపట్టాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను తరచూ తనిఖీచేయాలని, ప్రతి బుధవారం రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల భోజనాన్ని తనిఖీ చేసి భోజనం చేయాలని ,అలాగే అన్ని రెసిడెన్సియల్ హాస్టల్లలో కిచెన్ గార్డెన్లు పెంచేలా ప్రోత్సహించాలని, రక్షిత మంచి నీటిని సరఫరా చేసేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, వ్యవసాయ, పౌరసరఫరాలు, విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, దేవరకొండ ,నల్గొండ ఆర్డీవోలు రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, తదితర శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

**భువనగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు,అదనపు కలెక్టర్ల కు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టుల, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జడ్పీ సీఈఓ శోభా రాణి, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు అర్హులనే ఎంపిక చేయాలి

**గృహ నిర్మాణ శాఖ పిడి యస్.పి. రాజకుమార్**



**కట్టంగూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

ఆయా గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన వారిని ఎంపిక చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ యస్.పి. రాజ్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై జరిగిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో జివో నెంబర్ 7 ప్రకారం అర్హుల జాబితా తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్లపై జిఓయంఎస్ 7 గురించి వివరించారు. యల్.1 జాబితాపై లబ్ధిదారుల ఎంపికపై పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, పంచాయతీ కార్యదర్శులు గాదె శ్రీధర్ రెడ్డి, జయసుధ, రేణుక, వడ్లకొండ అశోక్ గౌడ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.